**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:342 | గురువారం జూలై 16, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

## స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది



- ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్
- సిఎం కావచ్చునడానికి నేనే ఉదాహరణ
- కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం
- క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు

గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.





2లో

## సమ్మిళిత పట్టణాభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం, యూఎన్ హ్యాబిటాట్ ఒప్పందం

- రాష్ట్రంలో సమ్మిళిత పట్టణాభివృద్ధికి సరికొత్త వ్యూహాత్మక అడుగు
- అమరావతిలో పట్టణ వ్యవహారాలపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు
- పేదరిక నిర్మూలన మరియు పేదల జీవనోపాధి మెరుగుకు ప్రాధాన్యం
- రాజధాని నిర్మాణంలో ప్రపంచ అత్యుత్తమ విధానాల అమలు
- సుస్థిర పర్యావరణ వ్యవస్థలు మరియు డిజిటల్ గవర్నెన్స్ పై ఉమ్మడి కృషి



2లో

## ఆర్థికాభివృద్ధి కేంద్రంగా రాజధాని అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా ప్రపంచ స్థాయి నగరం
- అమరావతి 2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ పనులపై సమీక్ష
- ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాజధాని ఆర్థిక వ్యవస్థ బలోపేతం
- ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లతో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు
- పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానాలు

## జగన్ రెడ్డి నేరపూరిత వైఖరిపై వర్ల రామయ్య తీవ్ర ధ్వజం

- రాజకీయ వ్యవస్థను జగన్ పూర్తిగా కలుషితం చేశారు
- నేరగాళ్లు మరియు రౌడీ షీటర్లకు వైకాపా బహిరంగ మద్దతు
- గత ప్రభుత్వ హయాంలో శాసనసభ కౌరవ సభగా మారింది
- అమాయక బాధితులను వదిలి ముద్దాయిలకు జగన్ వత్తాసు
- కూటమి ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేసుకుపోతుంది



2లో

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం



- ఎన్‌డిఎస్ఏ రిపోర్టుపై మండిపాటు
- పోలవరం విషయంలో ఒకలా..ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి
- ఢిల్లీలో మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2లో

## షాబాద్ ఘటనలో నిందితుడికి బెయిల్..

### పోలీసుల వైఫల్యమే: రేవంత్‌కు పవన్ లేఖ



- సీఎం రేవంత్‌రెడ్డికి పవన్‌కల్యాణ్ లేఖ.
- పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి.
- షాబాద్ ఘటనను లేఖలో ప్రస్తావించిన పవన్.
- బాధితులను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శ.
- పోక్సో కేసు ఉన్నా నిందితుడికి బెయిల్ రావడం వైఫల్యమని వ్యాఖ్య.
- పోక్సో కేసుల విచారణకు నిర్దిష్ట గడువు కోరారు.
- బాధితుల రక్షణకు ప్రత్యేక చర్యలు

అమరావతి: తెలంగాణలో పోక్సో చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోరారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. షాబాద్ హత్యల ఘటనను ఈ సందర్భంగా పవన్ ప్రస్తావించారు.పోక్సో కేసులో విచారణకు నిర్ణీత గడువు విధించాలని.. బాధితుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పవన్ కోరారు. సాక్ష్యాధారాలు మాయం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. "షాబాద్ కేసులో బాధితులను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారు. పోక్సో కేసు ఉన్నా నిందితుడికి బెయిల్ ఇవ్వడం వైఫల్యమే. ఈ ఘటనలో పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. పోక్సో కేసులకు ప్రాధాన్యం ఇవ్వాలని సుప్రీంకోర్టు అనేకసార్లు చెప్పింది" అని పవన్ పేర్కొన్నారు.

## కెసిఆర్‌ది ఫామ్‌హౌజ్ పాలన

### కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పొంగులేటి



దిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. కేసీఆర్ పదేళ్ల పాలనను 'ఫాంహౌస్ పాలన'గా ఆయన అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వినియోగించు కోకుండా ఫాంహౌస్‌కే ఆయన పరిమితమయ్యారని విమర్శించారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి పలు రంగాల్లో వైఫల్యాలకు కారణమయ్యారని పొంగులేటి ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి పాలన అందిస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వంతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని పొంగులేటి పేర్కొన్నారు.

## ఏపీలో ఎన్నికల నగారా..




2లో

### ముందుగా మున్సిపల్.. ఆపై పంచాయతీ ఎన్నికలకు కసరత్తు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను ముందుగా మున్సిపాలిటీలతో ప్రారంభించి,ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సెప్టెంబరు,అక్టోబరు మాసాల్లో ఎన్నికలు ఉంటాయని ముఖ్యమంత్రి ప్రకటించడంతో,అధికార యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది.

# సంపాదకీయం

## న్యాయ వ్యవస్థ స్వతంత్రత కోల్పోతున్నదా?

ఒక తండ్రి తన అయిదేళ్ల కుమారుడిని స్కూలుకు తీసుకువెళుతుండగా, ఒక ట్యాంకర్ వెనుకనుంచి వచ్చి ఢీకొనడంతో ఆ బాలుడు మరణించాడు. ఆ రోడ్డుకు ఫుట్‌పాత్ కానీ, రోడ్డు దాటేందుకు క్రాసింగ్ గుర్తులు కానీ లేవు. దేశంలో ఇలాంటి ఘటనలు పెద్ద సంఖ్యలో జరుగుతూనే ఉంటాయి కానీ ఉన్నత న్యాయస్థానం మాత్రం ఈ విషాద ఘటనపై అరుదైన రీతిలో స్పందించింది. నడిచి వెళ్లడం అనేది ఆర్టికల్ 19(1)(డి), ఆర్టికల్ 21 క్రింద ప్రాథమిక హక్కులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహ ఆదేశాలు జారీ చేశారు. రహదారులను వాహనాల కోసమే కాకుండా పాదచారులకు అనువైన విధంగా నిర్మించాలని ఆయన చెప్పారు. భారతదేశంలో నడిచి వెళ్లడం అనేదానికి సాంస్కృతిక, మతపరమైన, రాజకీయ, సామాజిక విలువ ఉన్నదని కూడా ఆయన గుర్తు చేశారు. దండి యాత్ర, భూదానోద్యమం లాంటి చారిత్రక ఘటనలను జస్టిస్ నరసింహ ఉదహరించారు.

నడిచి వెళ్లడమే ఒక ఘర్షణగా మారిన ఈ దేశంలో ఏటా సగటున 36,500 మంది పాదచారులు సరైన ఫుట్‌పాత్‌లు, క్రాసింగ్‌లు లేక మరణిస్తున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. 80శాతం పట్టణ రోడ్లలో సురక్షితమైన, నడిచివెళ్లే వారికి అనువైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. మెట్రో నగరాల్లో 44శాతం రోడ్లకు అసలు ఫుట్‌పాత్‌లే లేవు. ఉన్న ఫుట్‌పాత్‌లలో అత్యధికం ఇండియన్ రోడ్ కాంగ్రెస్ విధించిన నిబంధనలకు అనుగుణంగా లేవు. వికసిత్ భారత్, ట్రిలియన్ ఎకానమీ, విశ్వనగరాల గురించి మాట్లాడే ప్రభుత్వ పెద్దలకు దేశంలో నడిచివెళ్లే వారి దుస్థితి గురించి ఎంతవరకు తెలుసు? ప్రజల ప్రాథమిక హక్కులకు అనుగుణంగా చట్టాలు చేయకపోవడాన్ని ఈ సందర్భంగా జస్టిస్ నరసింహ ప్రశ్నించారు. మోటారు వాహనాల చట్టం చేసినప్పుడు నడిచి వెళ్లే ప్రజల ప్రాథమిక హక్కును గుర్తించలేదని, ఈ చట్టం కేవలం వాహనాల కోసమే చేసినట్లున్నదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ప్రధాన న్యాయమూర్తి కానున్న రెండో తెలుగువాడైన జస్టిస్ పీఎస్ నరసింహ నడకను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని తీర్పు ఇచ్చిన తర్వాత ప్రజల నుంచి విపరీతమైన ప్రతిస్పందన వచ్చింది. అనేక నగరాల్లో ఫుట్‌పాత్‌లు లేకపోవడం గురించి కథనాలు వస్తున్నాయి. రూల్ ఆఫ్ లా, స్వతంత్ర వైఖరి, ప్రమాణాల గురించి న్యాయవాదులు ముందుగా తెలుసుకోవాలని, విశ్వసనీయత పెంచుకోవాలని జస్టిస్ నరసింహ ఇచ్చిన మరో తీర్పుకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సానుకూలంగా స్పందించింది. జస్టిస్ నరసింహ సూచించినట్లుగా న్యాయవాదులకు జాతీయ లీగల్ అకాడమీని ఏర్పర్చేందుకు సిద్ధమయింది. 'గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః' అని శ్లోకాలు చదవడం ప్రధానం కాదు, ఆ గురువులకు సరైన జీతాలు ఇవ్వాలి.. అని గుజరాత్ విద్యాలయాల్లో అధ్యాపకులకు కనీస వేతన స్కేలును వర్తింపచేయాలని జస్టిస్ నరసింహ ఇచ్చిన తీర్పును కూడా అనేకమంది స్వాగతించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ పేరిట రాజస్థాన్ గుజరాత్ గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షులకు ముప్పు రాకుండా ఆయన అడ్డుకున్నారు.

మండుటెండల్లో మంచి చినుకుల్లాగా అప్పుడప్పుడూ జస్టిస్ నరసింహ మాత్రమే కాదు, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ నాగరత్న, జస్టిస్ విశ్వనాథన్ తదితరులు ఇచ్చిన కొన్ని మంచి తీర్పులను విస్మరించలేం. వందమీటర్ల ఎత్తు దాటితే ఆరావళి పర్వతాలను కూల్చివేయవచ్చని ఇచ్చిన తీర్పును పర్యావరణవేత్తల ఆందోళనతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నిలిపివేశారు. పలు చెప్పుకోదగ్గ తీర్పులు అడపాదడపా సుప్రీంకోర్టు నుంచి వస్తున్నప్పటికీ న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరిస్తోందా అన్న చర్చ మాత్రం ఆగడం లేదు.

దేశంలో ఉన్నత న్యాయస్థానం పాత్ర రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతున్న విషయం చర్చనీయాంశమవుతోంది. సుప్రీంకోర్టు అస్తిత్వం కోల్పోతోందని, ఎవరి నియంత్రణలోనో ఉన్నట్లుగా వ్యవహరిస్తోందని, ప్రాథమిక హక్కులను విస్మరిస్తోందని మాజీ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయవాదులు సైతం వ్యాఖ్యానిస్తున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై చెప్పు విసిరిన ఘటనను దేశం మరిచిపోకముందే గతవారం ఒక పిటిషనర్ నిండు కోర్టులో సీజేఐపై అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి ఘటనలు సర్వోన్నత న్యాయస్థానం పట్ల పెరుగుతున్న నిరాశా నిస్పృహలకు సంకేతాలుగా అభివర్ణించేవారున్నారు. మరో వైపు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున డబ్బు దొరికిన ఘటన రీత్యా ఆయనపై మహాభియోగం ప్రవేశపెట్టేందుకు పార్లమెంట్ సిద్ధమవుతోంది. న్యాయవ్యవస్థను ఆత్మరక్షణలో పడవేసేందుకు లభించే అవకాశాన్ని ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుంది?

రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలంటే న్యాయవ్యవస్థ స్వతంత్రత అవసరం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్వయంగా స్టాక్ హోమ్‌లో జరిగిన ఒక సదస్సులో అభిప్రాయపడ్డారు. ప్రాథమిక హక్కులను కాపాడిన కేశవానంద భారతి, సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షించిన ఎస్.ఆర్ బొమ్మై తదితర కేసులను ఆయన ఉటంకించారు. ఈ తీర్పులు చరిత్ర పుటల్లో కెక్కాయి. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలు స్వేచ్ఛగా సజావుగా ఎలాంటి బయటి ఒత్తిడి లేకుండా వ్యవహరించేందుకు సుప్రీంకోర్టు గతంలో పలుమార్లు జోక్యం చేసుకుంది. మరి గత కొన్నేళ్లుగా సుప్రీంకోర్టు నుంచి ఇలాంటి ఎన్ని అద్భుతమైన తీర్పులు వచ్చాయి?

కొన్ని హైకోర్టుల నుంచి కూడా ఇటీవలి కాలంలో మంచి తీర్పులు వచ్చిన ఉదంతాలు లేకపోలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తే నగర బహిష్కారం విధిస్తారా? అని బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవ్ జె జమ్దార్ ప్రశ్నించారు. ప్రజలు ప్రభుత్వానికి బానిసలు కాదు, ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలుపడం, నినాదాలు చేయడం వారి హక్కు అని ఆయన ప్రకటించారు. పోలీసులు ప్రజలకు సేవకులే కానీ ప్రభుత్వానికి కాదని జస్టిస్ మాధవ్ స్పష్టం చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ ఎక్స్ అకౌంట్‌ను బ్లాక్ చేయడాన్ని ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు ఆ అకౌంట్‌పై నిషేధం ఎత్తివేయాల్సిందిగా ఆదేశించింది. 'న్యాయమూర్తులేమీ పవిత్రమైన గోవుల్లాంటి వారు కాదు, వారిలో కూడా అవినీతిపరులు ఉన్నారు' అని మద్రాస్ హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక న్యాయమూర్తి అవినీతికి పాల్పడిన విషయాన్ని చూపించిన సినిమాను నిషేధించాలని దాఖలైన పిటిషన్‌పై అలా స్పందించింది. విచిత్రమేమంటే న్యాయవ్యవస్థలో అవినీతి ఉన్నదని ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకంలో పేర్కొన్నందుకు సుప్రీంకోర్టు మూడో కన్ను తెరిచి ఆ పేరాను మార్పించింది. కోర్టుల్లో వేలాది కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు గతంలో చెప్పిన వివరాలను కూడా కొత్త అధ్యాయంలో తీసేశారు. కార్యనిర్వాహక వ్యవస్థ, చట్టసభలకు అతీతంగా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరిస్తుందని ఆ పాఠ్యపుస్తకంలో పేర్కొన్నారు. నిజంగా అలా జరుగుతోందా?

ప్రపంచ జస్టిస్ నివేదిక ప్రకారం, రూల్ ఆఫ్ లా విషయంలో భారతదేశం 86వ స్థానంలో ఉన్నది. అమెరికాకు చెందిన ఒక స్వతంత్ర సంస్థ రూపొందించిన ఆ నివేదిక ప్రకారం, అమెరికాలో కూడా రూల్ ఆఫ్ లా అంత గొప్పగా లేదని, ఆ విషయంలో అది 36వ స్థానంలో ఉన్నదని తేల్చింది. ప్రపంచంలో నాలుగోవంతు దేశాలు నిరంకుశత్వంలోకి జారిపోతున్నాయని అందులో అమెరికా, ఇండియా కూడా ఉన్నాయని స్వీడెన్‌కు చెందిన వీడెమ్ ఇనిస్టిట్యూట్ నివేదిక తెలిపింది. ఉదారవాద ప్రజాస్వామిక దేశం అన్న గుర్తింపును అమెరికా యాభై ఏళ్ల తరువాత తొలిసారి కోల్పోయిందని ఆ నివేదిక పేర్కొంది. భారత్‌లో పద్ధతి ప్రకారం వ్యవస్థలు కూలిపోతున్నాయని వెల్లడించింది. ప్రభుత్వాలు నిరంకుశంగా మారితే దాని ప్రభావం వ్యవస్థలపై నేరుగా ఉంటుందన్న విషయం వేరే చెప్పనక్కర్లేదు.

న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి గురించి, వెలుపలి శక్తుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల గురించి సిట్టింగ్ న్యాయమూర్తులైన జస్టిస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ నాగరత్న, జస్టిస్

## ఏపీలో ఎన్నికల నగారా..

మొదటిపేజీ తరువాయి

### కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు

ఎన్నికల నిర్వహణకు అడ్డంకిగా మారిన న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యంగా, 23 మున్సిపాలిటీల్లో గ్రామ పంచాయతీల విలీనానికి సంబంధించి హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఏజీ)తో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు.

### వార్డుల పునర్విభజనపై ఫోకస్..

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డుల పునర్విభజన ప్రక్రియ కీలకంగా మారింది. గతంలో 3,816గా ఉన్న వార్డుల సంఖ్య ఇప్పుడు 4,803కి పెరిగింది. ఈ పునర్విభజనపై హైకోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఈ న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి, ఎన్నికలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన కసరత్తును అధికారులు ముమ్మరం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## సమ్మిళిత పట్టణాభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం, యూఎన్ హ్యాబిటాట్ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 15 :**
రాష్ట్రంలో సమ్మిళిత పట్టణాభివృద్ధిని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఐక్యరాజ్య సమితికి చెందిన యూఎన్ హ్యాబిటాట్ మధ్య కీలక అవగాహనా ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యూఎన్ హ్యాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనక్లాడియా రోస్బాక్ సమక్షంలో ఈ వ్యూహాత్మక ఒప్పందాన్ని ఏపీ పురపాలక శాఖ, యూఎన్ హ్యాబిటాట్ సంస్థలు కుదుర్చుకున్నాయి. సింగపూర్ నుంచి వర్చువల్ గా హాజరైన అనక్లాడియా సమక్షంలో జరిగిన ఈ ఒప్పందం ద్వారా అమరావతిలో పట్టణ వ్యవహారాలపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేయనున్నారు. పట్టణ పేదల జీవనోపాధిని మెరుగుపరచడం, ప్రాంతీయ ఆర్థిక వృద్ధి కోసం వ్యూహాత్మక ప్రణాళికలు, వాతావరణ మార్పులను తట్టుకునే సుస్థిర పర్యావరణ వ్యవస్థల నిర్మాణం, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఉమ్మడిగా పనిచేయనున్నారు.

**అమరావతిలో గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్**

రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రపంచంలోని అత్యుత్తమ విధానాలను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని, పట్టణ పేదరిక నిర్మూలనపై యూఎన్ హ్యాబిటాట్ తో కుదుర్చుకున్న ఒప్పందం చారిత్రాత్మకం అవుతుందని పేర్కొన్నారు. జీరో పావర్టీపై రోడ్ మ్యాప్ నిర్దేశించుకుని ప్రభుత్వం పనిచేస్తోందని, పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. అర్బన్ ప్లానింగ్, లివబిలిటీ, డిజిటల్ గవర్నెన్స్ లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, బెస్ట్ ప్రాక్టీసెస్ బ్రాండ్ అంబాసిడర్ గా తాను వ్యవహరిస్తానని ప్రకటించారు.

**చంద్రబాబు విజన్ కు ప్రతిరూపం అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కు ప్రతిరూపంగా ఉందని యూఎన్ హ్యాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనక్లాడియా రోస్బాక్ కొనియాడారు. ఏపీ ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం చారిత్రాత్మకమని, వ్యర్థాల నిర్వహణ, వాయు కాలుష్య నియంత్రణ, బహిరంగ ప్రదేశాల అభివృద్ధి తదితర అంశాలపై కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం 2036 నాటికి పునరుత్పాదక ఇంధన రంగంలోనూ సమూల మార్పులు తీసుకువచ్చేందుకు సహకరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రపంచ వేదికపై ఏపీ విజయాల ప్రదర్శన**

ఈ ఒప్పందంలో భాగంగా 2028లో మెక్సికోలో జరగనున్న 14వ వరల్డ్ అర్బన్ ఫోరమ్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించాలని ఇరుపక్షాలు నిర్ణయించాయి. డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకుంటూ ఆర్థికాభివృద్ధిపై మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బయోడైవర్సిటీని సంరక్షించేలా గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ఉత్పత్తి కోసం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధి కేంద్రంగా రాజధాని అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూలై 15:**
రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచేలా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అమరావతి-2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూపకల్పన పనుల పురోగతిపై అధికారులు, సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను వివరించారు.

**ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యం**

రాజధాని ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరిగేలా అమరావతి ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల ప్రణాళిక, పెట్టుబడి నమూనా వంటి అంశాలను ఈ ప్రాజెక్టులో భాగం చేస్తున్నట్లు వెల్లడించారు. గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేరుకోవడం, అత్యధిక తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు క్రియేటివ్ సిటీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు.

**అంతర్జాతీయ స్థాయి రవాణా వ్యవస్థ**

ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణంతో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి సమస్య తలెత్తినా, పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి తీసుకురావడంతో రాజధాని ప్రాంతం ప్రస్తుతం జల వనరులతో కళకళలాడుతోందని గుర్తుచేశారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానాలతో పర్యావరణ అనుకూల పద్ధతులను ఇక్కడ విరివిగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ముఖ్యకార్యదర్శులు సురేశ్ కుమార్, పీయూష్ కుమార్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

మొదటిపేజీ తరువాయి

గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. ఢిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు. రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు ఢిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మాకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మాకు ఉన్నాయి. 4 లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో ఉన్న ఈ ప్లాంట్‌ను నడిపేందుకు అవకాశాలు సంపూర్ణంగా ఉన్నాయన్నారు. గతంలో 2019లో కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా మాటిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఈ ప్లాంట్‌ను తప్పకుండా తెరిపిస్తామని పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు.

## పట్టిసీమ ప్రాజెక్టుతోనే కృష్ణా డెల్టాకు సిరులు:

మొదటిపేజీ తరువాయి

**ప్రాజెక్టులపై గత పాలకుల నిర్లక్ష్యం**

గత పాలకులు సాగునీటి రంగంపై చూపిన నిర్లక్ష్యం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి విమర్శించారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినా, గుండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్నా కనీస మరమ్మతులు కూడా చేయలేదని ఆరోపించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తిగా గాలికి వదిలేసి, చివరకు డయాఫ్రామ్ వాల్ దెబ్బతినడానికి కారణమయ్యారని పేర్కొన్నారు. తమ గత హయాంలో పోలవరం పనులను 72 శాతం పూర్తి చేయగా, ప్రస్తుత ప్రభుత్వ చొరవతో పనులు మరింత వేగవంతం అయ్యాయని వివరించారు.

**నదుల అనుసంధానమే లక్ష్యం**

దేశంలో నిర్మించిన గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రోడ్డు మార్గం తరహాలోనే దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలని చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వంశధార నది నుంచి పెన్నా నది వరకు అన్ని ప్రధాన నదులను అనుసంధానించడమే తమ లక్ష్యమని ప్రకటించారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగు, తాగు నీటి అవసరాలను తీర్చడమే కాకుండా పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేయవచ్చని, తద్వారా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని తెలిపారు.

**మూడేళ్లలో 36 ప్రాజెక్టుల పూర్తి**

రాష్ట్రంలో సాగునీటి రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులను గుర్తించామని, వీటిని రాబోయే మూడేళ్ల కాలంలో రూ.35 వేల కోట్లతో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త గేట్లు ఏర్పాటు చేశామని, ధవళేశ్వరం బ్యారేజీ కొత్త గేట్ల పనులకు కూడా శ్రీకారం చుట్టామని తెలిపారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణ పనులకు కూడా త్వరలోనే శంకుస్థాపన చేసి రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. వచ్చే ఆగస్టు 14వ తేదీ నాటికి పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను తీసుకువస్తామని వివరించారు.

**వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం**

వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులను 2026 సెప్టెంబరు 1వ తేదీన జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు పనులు పూర్తి కాకుండానే, కనీసం సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయి ఉన్నా ప్రాజెక్టు పూర్తయిందంటూ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. జలధార కార్యక్రమం కింద రాష్ట్రంలో పడే ప్రతి వర్షపు చుక్కను భూగర్భ జలంగా మార్చేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతం ఎడారి కాకుండా శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపడుతున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు**

దేశంలో సాగునీటి రంగ అభివృద్ధిలో శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ప్రాజెక్టుల నిర్మాణంలో కేఎల్ రావు అందించిన సేవలు అజరామరమని ముఖ్యమంత్రి కొనియాడారు. వారి తర్వాత ఎన్టీఆర్ సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి నేరపూరిత వైఖరిపై వర్ల రామయ్య తీవ్ర ధ్వజం

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, జూలై 15 :**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగుపెట్టిన తర్వాత రాజకీయ నాయకుడనే పదానికే ఉన్న గౌరవం దెబ్బతిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ రాజకీయాలను వ్యక్తిగత కక్షలు, దౌర్జన్యాలతో కలుషితం చేశారని మండిపడ్డారు. తన తండ్రి రాజశేఖర రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని క్విడ్ ప్రో కో ద్వారా కోట్లాది రూపాయలు కొల్లగొట్టి, ఏకంగా 16 నెలల పాటు జైల్లో ఉన్న చరిత్ర జగన్దని గుర్తుచేశారు. జైలు ప్రభావం వల్లే నేరస్థులు, అసాంఘిక శక్తులు అంటే జగన్కు విపరీతమైన ప్రేమని ఆరోపించారు. రౌడీ షీటర్లను చంకనబెట్టుకోవడం వల్లే మంచి బుద్ధి ఉన్న యువత రాజకీయాల్లోకి రావడానికి భయపడుతున్నారని తెలిపారు.

**అసెంబ్లీని బూతుల వేదికగా మార్చారు**

గతంలో ఈ రాష్ట్రాన్ని ప్రకాశం పంతులు, సంజీవరెడ్డి, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు వంటి మహామహులు పాలించారని వర్ల రామయ్య పేర్కొన్నారు. కానీ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత శాసనసభను బూతులు మాట్లాడుకునే వేదికగా మార్చేశారని ధ్వజమెత్తారు. వైకాపా నాయకులు చేసిన వ్యక్తిగత విమర్శలు భరించలేక నాడు చంద్రబాబు తీవ్ర మానసిక క్షోభ అనుభవించి శపథం చేశారన్నారు. మళ్లీ ఆ కౌరవ సభను పవిత్రమైన గౌరవ సభగా మార్చి చంద్రబాబు ముఖ్యమంత్రిగా సగర్వంగా అడుగుపెట్టారని వివరించారు. చట్టసభల విలువలను కాపాడటం కేవలం తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు.

**బాధితులను పట్టించుకోని జగన్ మనస్తత్వం**

గత ప్రభుత్వ హయాంలో 14 ఏళ్ల అమర్నాథ్ గౌడ్ను వైకాపా సానుభూతిపరులు సజీవ దహనం చేసినా నాడు జగన్ పట్టించుకోలేదని వర్ల రామయ్య ఆరోపించారు. బాధితులకు భరోసా ఇవ్వకుండా కేసును గాలికి వదిలేశారని, ఇది జగన్ క్రిమినల్ మనస్తత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. అమాయక బాధితుల కుటుంబాలను పలకరించడానికి మనసు రాని జగన్కు, నేరగాళ్లను కలుసుకోవడానికి మాత్రం కాళ్లు పరిగెత్తుకుంటూ వస్తున్నాయని ప్రశ్నించారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు రోడ్డు ప్రమాదంలో ఒక యాదవ్ కుర్రాడి చావుకు కారణమైతే, నకిలీ ముద్దాయిని నిలబెట్టి తప్పు దారి పట్టించే ప్రయత్నం చేశారని విమర్శించారు. నిజాయితీగా దర్యాప్తు చేస్తున్న పోలీసులపైనే జగన్ తిరగబడటం సిగ్గుచేటన్నారు.

**ప్రశ్న రావణ్ వెనుక వైకాపా హస్తం**

ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న 'ప్రశ్న రావణ్' అనే వ్యక్తి జగన్ పూర్తి సపోర్ట్ ఉన్న అంతర్జాతీయ క్రిమినల్ అని వర్ల రామయ్య ఆరోపించారు. నగ్న వీడియోలు తీయడం, ఆడబిడ్డలను బ్లాక్‌మెయిల్ చేయడం వాడి పని అని, ఈ దారుణమైన నేర నెట్‌వర్క్ వెనుక జగన్ ఉన్నారనేది స్పష్టమవుతోందని పేర్కొన్నారు. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయిన క్రిమినల్‌కు కులాల ముసుగు వేసి సపోర్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం అమ్మి 27 మంది ప్రాణాలు తీసిన కేసులో జైల్లో ఉన్న జోగి రమేష్కు స్వాగతం పలకడానికి జగన్ వెళ్లడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వంలో చట్టం ఎవరినీ వదిలిపెట్టదని, నేరగాళ్లకు కొమ్ముకాసే జగన్ ఆటలు ఇకపై సాగవని హెచ్చరించారు.

## తండ్రి పక్కన నిద్రిస్తున్న చిన్నారిని అపహరించి.. బ్లేడ్‌తో ఒళ్లంతా దాడి చేసి..

బీర్కూర్: తండ్రి పక్కన నిద్రిస్తున్న 7 నెలల చిన్నారిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి బ్లేడ్‌తో ఒళ్లంతా తీవ్రగాయాలు చేశారు. అనంతరం చెట్ల పొదల్లో పడేశారు. ఈ హృదాయ విదారకరమైన ఘటన కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. బీర్కూర్ ఇందిరా కాలనీకి చెందిన టేకు సతీష్- సంధ్య దంపతులకు వైష్ణవి (7నెలలు) సంతానం. మంగళవారం రాత్రి 7:30 గంటలకు తండ్రి సతీశ్ తన కుమార్తెతో కలిసి ఆరు బయట నిద్రపోయాడు. రాత్రి 8 గంటలకు కుమార్తె కన్పించకపోవడంతో భార్య వద్ద ఉంటుందనుకొని అక్కడే నిద్ర పోయాడు. తిరిగి ఉదయం 5 గంటలకు నిద్ర లేచిన సతీశ్ పాప ఏదని భార్య, తల్లిని అడిగాడు. వారు తమ వద్ద లేదనడంతో ఆందోళనకు గురయ్యారు. ఈక్రమంలో కుటుంబ సభ్యుల

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15, 2026:**





వివిధ అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల విలువలు, రిజిస్టర్లు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారితో స్నేహపూర్వకంగా మెదలాలని తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణుల వివరాలు పరిశీలించి గర్భిణులు తప్పనిసరిగా ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ల్యాబ్ ను సందర్శించి ప్రతిరోజు ప్రజలకు అందిస్తున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడంతో పాటు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి బెల్లంపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ కృష్ణ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులతో సరిచూసి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కార పురోగతిని సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల, మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం తయారీకి వినియోగించే నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసైన్ భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాలి: ఎమ్మార్పీఎస్

**ఆంధ్రప్రదేశ్, కర్ణాటక తరహాలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి:అడ్డూరి అనిల్ మాదిగ**

**ఎల్కతుర్తి, జూలై 15(జనసముద్రం)**




రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం గతంలో కేటాయించిన అసైన్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సుమారు 40 ఏళ్ల క్రితం భూమిలేని నిరుపేద కుటుంబాలకు, ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, గిరిజనుల జీవనోపాధి కోసం ప్రభుత్వం అసైన్ భూములను కేటాయించిందన్నారు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న చట్టపరమైన పరిమితుల కారణంగా భూములను విక్రయించలేకపోవడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోవడం వల్ల వేలాది పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు ఆస్తి కల్పించాలనే ఉద్దేశంతో భూములు ఇచ్చినప్పటికీ, పూర్తి యాజమాన్య హక్కులు లేకపోవడం వల్ల వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన వరంగల్ డిక్లరేషన్ సభలో, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఆ హామీని వెంటనే అమలు చేసి అసైన్ భూముల పట్టాదారులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో ప్రభుత్వం కేటాయించిన భూముల విషయంలో పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న విధానాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం కూడా సమగ్ర విధానాన్ని రూపొందించాలని సూచించారు. పేదల జీవనోపాధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం లక్ష్యంగా అసైన్ భూములపై పూర్తి హక్కులు కల్పించే నిర్ణయం తీసుకోవాలని అడ్డూరి అనిల్ మాదిగ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా ప్రారంభమైన శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు

**1008 కలశాలతో సహస్ర కలశాభిషేకం.. భారీగా తరలివచ్చిన భక్తజనం**

**హనుమకొండ జూలై 15(జనసముద్రం)**





వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున నిత్యాహ్నిక కార్యక్రమాల అనంతరం ఉత్సవానుజ్ఞ ప్రార్థన నిర్వహించి, గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధులను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. బుధవారం ఉదయం 10 గంటలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి--నీలిమ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి మహోత్సవాలను ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు వల్లభ గణపతిని దర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. మహోత్సవాల్లో భాగంగా గ్రహమఖం, మూలమంత్ర హోమం, శాంతి హోమం నిర్వహించిన అనంతరం అమ్మవారికి సుమారు రెండు గంటల పాటు 1008 కలశాలతో సహస్ర కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. అభిషేకం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో నిండిపోయింది. భక్తులు దివ్యానుభూతిని ఆస్వాదిస్తూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి షడ్బేరాలలో ఒక బేరాన్ని కాళీమాతగా, మహామండపంలోని బేరాన్ని కామేశ్వరీమాతగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. రాత్రి నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల పంపిణీతో తొలి రోజు ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా సహస్ర కలశాభిషేకానికి బాసాని విశ్వప్రకాశ్--శోభ దంపతులు, డా. సాయివిక్షిత్--డా. నిహంతి దంపతులు, కంచనకుంట్ల సాంబశివరెడ్డి--వినోద దంపతులు, కంచనకుంట్ల శ్రీధర్ రెడ్డి--కీర్తి దంపతులు దాతలుగా వ్యవహరించారు. అలాగే శాకంభరీ నవరాత్ర తిథిమండల దేవతాయాగానికి కాకిరాల నరసింహారావు--ఇందిర దంపతులు, డా. సంతోష్ శ్రీకాంత్--డా. రిదిమ దంపతులు, డా. పోతాని రాజేశ్వరప్రసాద్--డా. లలితాదేవి దంపతులు దాతలుగా సేవలందించారు. ఈ మహోత్సవాల్లో వ్యాపార, సామాజిక, ఆధ్యాత్మిక రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# భద్రాచలం ఏరియా ఆస్పటల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలి.






**జనసముద్రం న్యూ స్ జూలై 15 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాచలం పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలపై బి ఆర్ ఎస్.పార్టీ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మానె రామకృష్ణ గారు పాల్గొని భద్రాచలం ఏరియా హాస్పిటల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నదని ఇందువల్ల ప్రభుత్వ హాస్పటల్ కు వచ్చే బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు వైద్య సేవలు సక్రమంగా అందక పలు ఇబ్బందులు పడుతున్నారని, చైర్మన్ గా ఉన్నటువంటి ఎమ్మెల్యే డా,, తెల్లం వెంకట్రావు ఏరియా హాస్పిటల్ లో సమస్యలపై దృష్టి సారించడం లేదని కనీసం వర్షాకాలం వస్తున్నా సిబ్బంది నినియమించక పోవడం వల్ల, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్న ఈ సమయంలో సిబ్బంది కొరత వల్ల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు ఇబ్బందులు ఉంటాయని కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలేదని మానె.రామకృష్ణ దుయ్యబట్టారు. ఇకనైనా భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో తక్షణం సిబ్బందిని నియమించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించకపోతే తమ పార్టీ తరుపున పెద్దయెత్తున పోరాటానికి సిద్ధమవుతం అని తెలిపారు. నిరసన కార్యక్రమంలో రావులపల్లి. రాంప్రసాద్ మాజీ ఇంచార్జ్ రామకృష్ణ, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ఆకోజు సునీల్ కుమార్, కోటగిరి ప్రబోధ్ కుమార్, ఉడతా రమేష్, కొండ ముక్కలు. సాయిబాబు, పూర్ణచందర్రావు, ప్రేమ్ కుమార్, రావూరి కిరణ్, అప్పారావు, సీతామహాలక్ష్మి, అధిక సంఖ్యలో పార్టీ క్యాడర్ పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి అల్టిట్యూడ్ పాఠశాల కరస్పాండెంట్: కార్తీక్ రావు పిలుపు

**కరాటే పోటీల్లో అల్టిట్యూడ్ పాఠశాల విద్యార్థుల సత్తా వివిధ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు**

**ఎల్కతుర్తి, జూలై 15(జనసముద్రం)**



జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (షోటోకాన్ స్టైల్) ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరోసారి మంచి పేరు తీసుకొచ్చారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఆత్మరక్షణ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ పలువురు విద్యార్థులు వివిధ బెల్ట్‌లను సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ పోటీల్లో సి. హెచ్. ఈశాన్విక, సి. హెచ్. హత్విక్, తేజశ్రీ గ్రీన్ బెల్ట్ సాధించగా, మోక్షశ్రీ ఎల్లో బెల్ట్, వర్షిక్ బ్లూ బెల్ట్, పర్ణిక బ్రౌన్ బెల్ట్ సాధించి తమ ప్రతిభను చాటారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఆత్మరక్షణ విద్య కూడా ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని అన్నారు. కరాటే ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునే సామర్థ్యం కూడా అలవడుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలని, భవిష్యత్తులో ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, యోగా, కరాటే వంటి సహపాఠ్య కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. పిల్లలను కరాటే శిక్షణకు ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కూడా ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు లావణ్య, ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, లలిత, సుమలత, మమత, కవిత, స్వప్న, కృష్ణ, కావ్య, రక్షణ, గీత, రమ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల యాజమాన్యం భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉన్నత స్థాయి కరాటే శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహిస్తామని వెల్లడించింది.

# ఎండిపోయిన చెట్లను తొలగించండి,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15:**



భీమారం గ్రామపంచాయతీ పరిధిలోని ఒకటవ వార్డు, పద్మశాలి వాడలో రోడ్డు పక్కన ఉన్న ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారాయి, భీమారం గ్రామంలోని 1,2,3,4,5,6, వార్డ్ ప్రజలు ఆ ప్రధాన రహదారి, గుండా రాకపోకలు సాగిస్తున్నారు , భీమారం మండల ఎంపీడీవో, ఎంపీ ఓ, భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, ఆ రోడ్డు గుండా వెళు _న్న ఎండిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారి, ప్రజలపై పడే పరిస్థితి ఉన్న పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆ దారి గుండా ప్రయాణించాలంటే భయపడుతున్నారు, వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఎండిపోయిన చెట్లను తొలగించాలని కోరుచున్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు, భీమారం

**ఎస్సై ఏ. రాజేందర్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 15:**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని భీమారం ఎస్సై ఏ. రాజేందర్ అన్నారు, భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, , వెంచర్లలో, క్రీడా మైదానాలలో రాత్రివేళలో మద్యం సేవిస్తున్నట్టు తమ దృష్టికి వస్తున్నట్టు, అలాంటివారిని గుర్తించి కేసు నమోదు చేయడం జరుగుతుందని, భీమారం మండలంలో గంజాయి, మైనర్ డ్రైవింగ్, గుడుంబా పై, ఉక్కు పాదం మోపుతామని అన్నారు

# భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి,

**మద్దికల్ గ్రామంలో ప్రారంభమైన భూముల రీ సర్వే ప్రక్రియ, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15,2026:**





ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని మండల తహసిల్దార్ ఏం. సదానందం, తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ మద్దికల్ గ్రామంలో మొత్తం 853 సర్వే నంబర్లలో 4 వేల 810 ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉందని, ముగ్గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఒక సర్వేయర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రీ-సర్వే పనులకు రైతులు సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని తెలిపారు. తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం ఉండదని, స్పష్టమైన వివరాలతో నక్షా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

మండలంలోని ఆరెపల్లి గ్రామం, భీమారం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పనులను వేగవంతం చేసి ఎటువంటి ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా ఎస్. ఐ. ఆర్, ప్రక్రియ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం మండలంలోని అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్‌ను తహసీల్దార్ ఏం. సదానందం, తో కలిసి పరిశీలించి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రభుత్వానికి అందించాల్సిన సి.ఎం.ఆర్. బియ్యాన్ని నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్‌గా డా. బి.వి. నాగ మోహన్ రావు నియామకం

**సికింద్రాబాద్15 జూలై (జనసముద్రం న్యూస్):**



గాంధీ మెడికల్ కాలేజీలో విద్యా పరిపాలనను మరింత బలోపేతం చేసే దిశగా ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా. బి.వి. నాగ మోహన్ రావును వైస్ ప్రిన్సిపాల్ (అకాడెమిక్--యూజీ)లిలిగా నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఇందిరా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్, హెచ్‌వోడిగా సేవలందిస్తున్న డా. నాగ మోహన్ రావు, తన ప్రస్తుత బాధ్యతలతో పాటు వైస్ ప్రిన్సిపాల్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ మేరకు సంబంధిత విభాగాలకు ఉత్తర్వుల ప్రతులను కళాశాల యాజమాన్యం పంపించింది.

విద్యార్థుల అకాడెమిక్ కార్యకలాపాల సమన్వయం, పరిపాలనా వ్యవహారాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. నూతన బాధ్యతలను వెంటనే స్వీకరించి విధుల్లో చేరాలని కళాశాల యాజమాన్యం సూచించింది.

# నేటికీ ఏర్పాటు కానీ భీమారం మండల సర్పంచుల ఫోరం,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15:**

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం లోని భీమారం మండల సర్పంచుల ఫోరం నేటికీ ఏర్పాటు కాకపోవడం భీమారం మండలంలో జరుగుతున్న రాజకీయ విభేదాలను స్పష్టం చేస్తున్నది, భీమారం మండలంలోని 11 గ్రామపంచాయతీలు ఉండగా, పదిమంది సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో, ధర్మారం సర్పంచ్ ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉన్నారు, అయితే ఇక్కడున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా గత సంవత్సరం డిసెంబర్ నెల ఎన్నికలు జరిగిన సర్పంచులు బాధ్యతలు స్వీకరించిన ఏడు నెలలు కావస్తున్న, భీమారం మండలంలోని రాజకీయ విభేదాలను స్పష్టం చేస్తున్నది,

# సిద్ధిపేటలో ఘనంగా నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్,సిద్ధిపేట, జూలై 15:(కోహెడ ప్రసాదరావు)**

జాతీయవ్యవసాయగ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను బుధవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ పురోగతి, ఆర్థిక సమావేశం (ఫైనాన్షియల్ ఇంక్లూషన్) మరియు గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధిలో నాబార్డ్ అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

ఈ కార్యక్రమానికి డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జగదేవ్ ఆర్య గారు, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీ పి. రాజు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ హరిబాబు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ శ్రీ రాజయ్య, మెదక్ డీసీసీబీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ విశ్వేశ్వర్, యూనియన్ ఆర్‌సెటీ డైరెక్టర్ శ్రీ గేమునాయక్, సెట్‌విన్ కోఆర్డినేటర్ శ్రీమతి అమీనా బాను, సహాయ సంచాలకులు (చేనేత) శ్రీ బిచప్ప, ఈడీసీ మేనేజర్ శ్రీమతి మనీషా తదితరులు హాజరయ్యారు. అలాగే పీఏసీఎస్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పి ఓలు), ఏ పీ ఎం, స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవో లు), రైతులు, బ్యాంకర్లు తదితర భాగస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జిల్లా అభివృద్ధి మేనేజర్ (డీడీఎం), నాబార్డ్ జి .నిఖిల్ రెడ్డి తన ప్రసంగంలో గత 45 సంవత్సరాలుగా నాబార్డ్ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన, రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతం, స్వయం సహాయక సంఘాల సాధికారత, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ఆర్థిక సమావేశం మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలోని అన్ని శాఖలు, బ్యాంకులు మరియు భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేస్తే గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.

డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జగదేవ్ ఆర్య మాట్లాడుతూ, గ్రామీణ జీవనోపాధుల మెరుగుదల, మహిళా సాధికారత, సహజ వనరుల అభివృద్ధి, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రోత్సాహంలో నాబార్డ్ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని తెలిపారు.

సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ పి. రాజు డిజిటల్ లావాదేవీల్లో పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరిబాబు వ్యవసాయం, అనుబంధ రంగాలకు సకాలంలో రుణాల అందజేతలో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఇతర ముఖ్య అతిథులు గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, మహిళా సాధికారత మరియు రైతుల ఆదాయ వృద్ధికి నాబార్డ్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ( టి జి బి) స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ్ జి ఎస్), వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ( ఏఐఎఫ్), డెయిరీ రంగాలకు సంబంధించిన వివిధ రుణ పథకాల కింద రూ.10 కోట్ల రుణ మంజూరు చెక్కును అందజేసింది.

కార్యక్రమం ముగింపులో జిల్లాలో పనిచేస్తున్న రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ( ఎఫ్ బి ఓలు), స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు) మరియు ఇతర భాగస్వామ్య సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్స్) అందజేసి సత్కరించారు. గ్రామీణాభివృద్ధికి అన్ని సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వేయిస్తంభాల దేవాలయంలో ధూప, దీప, నైవేద్య అర్చకుల రాష్ట్ర సమావేశం

**6,600 మంది అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ**

**హనుమకొండ, జూలై 15(జనసముద్రం)**

హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో తెలంగాణ ధూప, దీప, నైవేద్య అర్చకుల సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర నాయకులు గంగు ఉపేందర్ శర్మ, ధూప, దీప, నైవేద్య సంఘం రాష్ట్ర నాయకులు పెరంబదూర్ శ్రీకాంతాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహీందర్ ఆచారి, మాజీ వేదసేవా బోర్డు సభ్యుడు జక్కెపురం నారాయణాచారి, రన్నవజ్జుల ప్రసాద్ శర్మ, ఏటూరి ఆంజనేయాచారి, మాజీ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, సీతారాం శర్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న





తెలంగాణ రాష్ట్రంలోని 6,600 మంది ధూప, దీప, నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి పీఆర్‌సీ--99 అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అర్చకులకు ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్ల కింద ఇళ్ల స్థలాలు లేదా గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధూప, దీప, నైవేద్య సంఘం పేరుతో కొందరు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న వారిపై ప్రభుత్వం విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సమావేశంలో డిమాండ్ చేశారు. ధర్మ పరిరక్షణ కోసం సేవలందిస్తున్న అర్చకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, అర్చకుల సమస్యలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్చకుల పేరుతో దందాలు చేస్తున్న వారిపై పోలీసు శాఖతో మాట్లాడి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు కూడా అర్చకుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 300 మంది అర్చకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అర్చకుల సంక్షేమం, దేవాలయాల పరిరక్షణ, ధర్మరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు వసతి గృహాలను అన్ని సదుపాయాలను కల్పిస్తాం

**--జిల్లా కలెక్టర్ హైమావతి**

**జన సముద్రం న్యూస్ సిద్దిపేట జూలై 15: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక వసతి గృహలలో అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.

బుధవారం హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల అలాగే జూనియర్ కళాశాల, టిటిసి బిల్డింగ్, ప్రభుత్వం షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ అకాడమిక్ లో కౌన్సిలింగ్ ద్వారా చేరే విద్యార్థులకు, రెండవ



సంవత్సర విద్యార్థులకు తాత్కాలికంగా వసతి గృహాలను అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

దీనికి సంబంధించి పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో ముందు భాగం లోని రెండు గదులలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థునులకు వసతికి ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. టిటిసి బిల్డింగ్ లో ఇంజనీరింగ్ కళాశాలకు బాలురకు ఇదివరకే కేటాయించామని ఈ సంవత్సరం చేరే బాలురకు అవసరమయ్యే బెడ్స్ ఇతరత్ర అన్ని సదుపాయాలు కల్పిస్తూ వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలో ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థినిలు, ఫ్రీ మెట్రిక్ బాలికలతో మాట్లాడి వారికి ఇబ్బందులు గూర్చి ఆరా తీశామని తెలిపారు.

శాశ్వత ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం అయ్యేంతవరకు తాత్కాలికంగా విద్యార్థులకు వసతి గృహాల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్లు, మరియు భోజనం శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తో కలిసి అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.

కలెక్టర్ వెంట ఆర్డీఓ రామ్మూర్తి, తహసిల్దార్, శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు

# కస్తూరిబా విద్యాలయాల్లో సీసీ కెమెరాలతో నిఘా

**--జిల్లా కలెక్టర్ హైమావతి**

**జన సముద్రం న్యూస్, సిద్దిపేట జూలై 15: (కోహెడ ప్రసాదరావు)**

జిల్లాలోని అన్ని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేయాలని, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారుల ఆదేశించారు.



బుధవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

వంట గదిలో అన్నం, అల్చంతకాయ కూర, సాంబారు, పెరుగు, గోంగూర పచ్చడి లను పరిశీలించారు.

స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేస్తూ చేసిన వంటలకు, ఇచ్చిన సరుకులు కూరగాయలను ఆరా తీశారు. రిజిస్టర్లో రాసిన వాటికి చేసిన కూర పరిమాణం కొలత వేసి తనికి చేశారు.

విద్యార్థుల హాజరు ప్రకారం కొలత ప్రకారం సరుకులు తీసుకోవాలని, కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, చేసిన ప్రతి వంటకం నాణ్యతగా, రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టాలని ఆదేశించారు.

సీసీ కెమెరా తనిఖీ చేయగా, సరిగ్గా పని చేయట్లేదని ఎట్టి పరిస్థితిలో సీసీ కెమెరాలు కేజీబీవీ ప్రాంగణ మొత్తం ఎల్లప్పుడు నిగా ఉంచేలా సీసీ కెమెరాలు పనిచేయాలని ఆదేశించారు.

విద్యార్థులతో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, మధ్యాహ్నం ఏం తిన్నారనీ ఆప్యాయంగా పలకరించారు. కోతుల బెడద ఉందని, అన్నం పప్పు సాంబార్ తో తిన్నామని విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు. స్టోర్ రూమ్ లో వంటకు సరుకులు విద్యార్థుల సమక్షంలో కొలత వెయ్యాలని, చదువు భోజనం వసతి విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ఎస్ఓ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి రూ. 2 లక్షల విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ద్వారా 2,02,232 రూపాయలు సమకూరింది.



బుధవారం పెనుగొండ వాస్తవ్యులు జే చేతన్ శ్రీ తేజ్ కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని మరొక భక్తుడు పెనుగొండ వాస్తవ్యులు జే జితేంద్ర శ్రీవాణి దంపతులు 1,01,116 /- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం, సూపర్నెంట్ ఐ వి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# భీమారం ప్రభుత్వ ఆస్పత్రిలో దూరిన పాము, చంపివేసిన సిబ్బంది,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 15:**

భీమారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉండడంతో బుధవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్దకు చెడుగు పాము రావడంతో, ఆసుపత్రి సిబ్బంది, రోగులు కంగారుపడ్డారు, వెంటనే స్పందించిన ఆసుపత్రి సిబ్బంది పామును చంపివేయడం జరిగింది,



# పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి

**పొత్తూరి రామరాజు**

**మొగల్తూరు జూలై 15 జనసముద్రం ప్రతినిధి**

నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు మండలం, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు హాజరై పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రజల్లో విస్తరణ, గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణం తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.





ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో

సత్తినేను బాబ్జి మండల ప్రధాన కార్యదర్శి,

కత్తి మండ ముత్యాలరావు మాజీ ఎంపీపీ,

విప్పర్తివెంకటేశ్వరావు, కొల్లాటి బాలకృష్ణ, కొల్లాటి మూలస్వామి, కడలి మోహనరావు, మామిడి శెట్టి సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుకవురు నాగేశ్వరావు, పాల రాంబాబు,నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ బోర్డ్ డైరెక్టర్ డోల్లా రత్నంరాజు, మోకా ఏడుకొండలు, పీఎం ఏ రాజు, కట్ట నాగూర్, గుడాల శ్రీను, తిరుమణి భాస్కర్ రావు, మన్నే శ్రీను, ఆకనా కోటి, బొక్క రవి,బాలు, పడవల సత్యనారాయణ, బొక్క సత్యనారాయణ, పాల గోపాల్ కృష్ణా, గుత్తుల వెంకటేశ్వ రావు, సత్తినేని త్రిమూర్తులు, ఏడుకొండలు, పెద్దిరాజు,పాము శ్రీధర్, రేవు కృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం.

**సమావేశంలో మాట్లాడుతున్న పీవీ శివారెడ్డి**

**దొనకొండ జులై 15 జనసముద్రం :**

మండల కేంద్రంలో నీ స్థానిక విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం సమావేశం దర్శి నియోజకవర్గ బిఎల్ఏ 1 కూకట్ల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ఐఆర్ సమీక్ష నియోజకవర్గ పరిశీలకులు పివి శివారెడ్డి మాట్లాడుతూ దొనకొండ మండలంలోని 47 భూతులకు సంబంధించిన బిఎల్ఏ 2లకు వారి బూతుల పరిధిలో ఉన్నటువంటి బిఎల్ఓ అధికారులతో కలిసి ఓటు కార్యక్రమాన్ని సమీక్ష చేయాలని, ప్రతి ఇంట్లో డబల్ ఎంట్రీ ఓటు ఉన్న, చేర్పులకు సంబంధించిన ఓటు ఉన్న, చనిపోయిన వారి ఓటు ఉన్న వాటిని బి ఎల్ వో అధికారికి తెలియజేయాలని, భారతీయ జనతా పార్టీ తరఫున స్థానిక సంస్థల్లో పోటీ చేయాలన్న గ్రామస్థాయిలో బిఎల్ఓ2 సమర్థవంతంగా పనిచేస్తేనే అవకాశం ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దండు శ్రీనివాసరావు దొనకొండ మండల ఓబీసీ అధ్యక్షులుగా కందుకూరి నందం రాజును, మండల ప్రధాన కార్యదర్శిగా రాచగొర్ల రామకృష్ణను, నియమించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు అంకిరెడ్డి, ఎస్ఐఆర్ జిల్లా కో కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు రోద్ద వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతురాజు వెంకట్రామయ్య, పిచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాచగొర్ల రామకృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దశావతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్న శ్రీ వేంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథ స్వామి వారు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉప దేవాలయమైన లక్ష్మీపురం లో ఉన్న 'శ్రీ వేంకటేశ్వర సంతాన గోపాల జగన్నాథ స్వామి' వారి దేవాలయంలో రథయాత్ర ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించేందుకు ఆలయ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు పది రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో స్వామి వారు ప్రతిరోజూ ఒక్కో విశిష్ట అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రారంభ మరియు ముగింపు రోజుల్లో రథయాత్రలు నిర్వహించనున్నారు.



జులై 16, 2026 గురువారం. ద్వారకాతిరుమల గ్రామంలో తొలి రోజు రథయాత్ర.

జులై 25, 2026 శనివారం. తిమ్మాపురం గ్రామంలో వైభవంగా రథయాత్ర.

పది రోజుల దశావతారాలు

16-07-2026: మత్స్యావతారం

17-07-2026: కూర్మావతారం

18-07-2026: వరాహ అవతారం

19-07-2026: నృసింహ అవతారం

20-07-2026: వామనావతారం

21-07-2026: పరశురామావతారం

22-07-2026: శ్రీ రామావతారం

23-07-2026: శ్రీ బలరామావతారం

24-07-2026: శ్రీ కృష్ణావతారం

25-07-2026: శ్రీ కల్కి అవతారం

ఉత్సవాల సమయంలో ఉదయం మరియు సాయంత్రం వేళల్లో భక్తి శోభ వెల్లివిరియనుంది.

ఉదయం 7:00 -- 8:00: నాదస్వర కచేరి.

ఉదయం 8:00 -- 9:00: వేదపారాయణము.

సాయంత్రం 5:00 -- 6:00: నాదస్వర కచేరి.

సాయంత్రం 6:00 -- 8:00: భక్తి ప్రవచనములు.

రథయాత్ర జరిగే రోజుల్లో, అంటే జులై 16 మరియు 25 తేదీలలో సాయంత్రం 5 గంటల నుండి కోలాటం బృందాల విన్యాసాల నడుమ స్వామి వారి రథయాత్ర అత్యంత వైభవంగా కొనసాగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాథరావు తెలిపారు.

భక్తులందరూ ఈ పది రోజుల పాటు ఆలయానికి విచ్చేసి, స్వామి వారి దశావతారాలను దర్శించుకుని, రథయాత్రలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు.

# తాళ్లపాక కామాక్షమ్మ జ్ఞాపకార్థం అద్భుత భారీ అన్నదానం

**ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు భారీ వస్త్ర దానం**

**ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రతినెలా 500 నగదు బహుమతి**

రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూలై 16

నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం మాలే మార్పురం, గ్రామ నివాసులు మాలే మార్పురం గ్రామములో ప్రత్యేక గుర్తింపు ఉన్న తాళ్లపాక కామాక్షమ్మ జ్ఞాపకార్థం ఏడూరు సందర్భంగా ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు చిన్నారులకు బాల బాలికలకు వృద్ధులకు దివ్యాంగులకు, వృద్ధ మహిళలకు వృద్ధ పురుషులకు భారీ అన్న సంతర్పణం మరియు ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు భారీ వస్త్ర దానం ఏర్పాటు



చేయడం జరిగినది తాళ్లపాక కామాక్షమ్మ వారి కుటుంబ సభ్యులు

కార్యక్రమ కార్య నిర్వాహకులు వారి కుమారుడు, తాళ్లపాక రామకృష్ణయ్య, వారి కోడలు శివజ్యోతి మనవరాలు ఆకర్ష మనవడు అభిరాం

మరియు బొమ్మవరం అమరావతి, బొమ్మ వరం నరసింహులు, బొమ్మ వరం జగదీశ్వర్, బొమ్మ వరం గీతిక మొదలగువారు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు అందరి ఆకలి తీర్చనున్నారు తాళ్లపాక వారి కుటుంబ సభ్యులకు బొమ్మ వరం వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం బృందం కీర్తిశేషులు తాళ్లపాక కామాక్షమ్మ వారికి ప్రత్యేక నివాళులు తో జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకోబోతున్న వారి అందరి హృదయాలలో మనసులో కీర్తిశేషులు తాళ్లపాక కామాక్షమ్మ ఒక ప్రత్యేక గుర్తింపుగా నివాళులు తెలుపుతూ ఆకలి తీర్చుకోపోతున్నారని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీచాన్, ఆశ్రమ బృందం ప్రత్యేకంగా తెలిపారు

ముఖ్య గమనిక జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం దారిన వెళ్లే చిరు వ్యాపారులు బాటసారిలు, పాదచారులు, ఆ దారిన వెళ్లే ప్రతి ఒక్కరూ ఆకలి తీర్చుకొను గొప్ప అవకాశాన్ని కీర్తిశేషులు తాళ్లపాక కామాక్షమ్మ గారి జ్ఞాపకార్థంతో వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు ఆ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం

# ప్రతి విద్యార్థి జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి: వైయస్సార్ కే ప్రసాద్

తాళ్లూరు జులై 15 జన సముద్రం : మండలంలో

తూర్పు గంగవరం పిఎంశ్రీ ఎస్జిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పు గంగవరం పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఎస్ జి ఎం జడ్పీహెచ్ఎస్ ఈస్ట్ గంగవరం నందు వరల్డ్ యూత్ స్కిల్ డే ఘనంగా ప్రపంచ యూత్ స్కిల్ డే. నిర్వహించడం జరిగింది పాఠశాలలోని ఒకేషనల్ ట్రైలర్ యరగోర్ల అంజిబాబు మరియు సిహెచ్ దావీదుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ మరియు హెల్త్ కేర్ రంగ విద్యార్థులకు క్విజ్ , డ్రాయింగ్, రోల్ ప్లే, మై ట్రేడ్ మై డ్రీమ్ మరియు ఇతర కాంపిటీషన్స్ నిర్వహించి అనంతరం విజేతలకు సర్టిఫికెట్ తో కూడిన బహుమతులు అందరు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైయస్సార్ కే ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని నైపుణ్యాలతో కూడిన ఎడ్యుకేషన్ తో మాత్రమే జీవిత లక్ష్యాలు



చేసుకోగలరని తెలియజేశారు ప్రస్తుత రోజుల్లో ప్రతి విద్యార్థి భవితవ్యం నైపుణ్యాల మీద ఆధారపడి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పవన్ కుమార్ వై .శ్రీనివాస్ రెడ్డి , జి శ్రీనివాస్ రెడ్డి , మేరీ మాధవి, శ్రీదేవి ,ఆరోగ్యమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు



## పార్టీ బలోపేతమే ధ్యేయం.. ద్వారకా తిరుమల టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, బుధవారం మారంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ద్వారకా తిరుమల మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ద్వారకా తిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే రాజకీయ కార్యాచరణపై కీలక చర్చలు సాగాయి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత పెంచాలని నిర్ణయించారు.ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేలా పార్టీ నాయకులు చొరవ చూపాలని సూచించారు.బూత్, యూనిట్ మరియు క్లస్టర్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు మరింత చేరువ కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ స్థాయి అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ స్థాయి ఇన్చార్జిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని నాయకులు కోరారు.

## తొలి ఏకాదశి కొండ పండుగ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**సమీక్షకు హాజరైన జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎండోమెంట్ కమిషనర్**





జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జూలై 15;

పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల (జూలై) 25వ తేదీన జరగబోయే తొలి ఏకాదశి వినుకొండ కొండ పండుగ ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ వి. సంజన సింహ , ఆర్డీవో, దేవాదాయ శాఖ కమిషనర్, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. తొలి ఏకాదశి పండుగను విజయవంతం చేసేందుకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు. శ్రీ రామలింగేశ్వర స్వామి కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ మరియు గట్టి భద్రతా ఏర్పాట్లు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని చీఫ్ విప్ జీవీ ఆంజినేయులు అధికారులకు సూచించారు.

# గువ్వలచెరువు ఘాట్ వద్ద 4 కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్

రామాపురం జనసముద్రం న్యూస్ జులై 15



రామాపురం పోలీసుల కీలక ఆపరేషన్‌లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు ప్రధాన నిందితులు బోడన్నా (విశాఖపట్నం), ఖాదర్ బాషా (రాయచోటి), పరిమల ప్రకాష్ (బీహార్)లను గువ్వలచెరువు ఘాట్ వద్ద అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 4 కిలోల గంజాయి, ఒక బైక్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విశాఖలో గంజాయి కొనుగోలు చేసి బెంగళూరులో 'పోర్టర్' యాప్ ద్వారా అక్రమంగా విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందని జిల్లా ఎస్పీ ధీరజ్ రాయచోటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గంజాయి, మాదకద్రవ్యాలపై సమాచారం ఉంటే వెంటనే 100/112 లేదా టోల్ ఫ్రీ 1972కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. కేసును ఛేదించిన డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్ఐ కె.బి. శివకుమార్‌తో పాటు పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం

**--శాలువాతో ఖమ్మం వెంకటేశం ను బండి సంజయ్**

జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 15: ( కోహెడ ప్రసాదరావు)



కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశీర్వాదంతో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఖమ్మం వేంకటేశం నియామకం అయిన సందర్భంగా బుధవారం కరీంనగర్ లో బండి సంజయ్ ని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది .బిజెపి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కష్టపడి పనిచేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని కేంద్రమంత్రి గారు కోరారు అనంతరం స్వీట్ తినిపించి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల కుమార్ బిజెపి కోహెడ,భీమదేవరపల్లి మండలాల అధ్యక్షులు జాలిగం రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్, బిజెపి సర్పంచ్ లు మ్యాకాల స్వర్ణలతసురేందర్ రెడ్డి, పకీడే సంపత్, కాతాం ఆమూల్యరాజశేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ రాగుల మహేష్, నాయకులు పిల్లి నర్సయ్య, తదితరులున్నారు.

## ముద్రగడ పద్మనాభం భౌతికకాయానికి నివాళులు

**నివాళులు అర్పించిన కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు**

నరసాపురం జూలై 15 జనసముద్రం ప్రతినిధి



ప్రముఖ కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం మృతితో రాష్ట్రవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ముద్రగడ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సుబ్బారాయుడు ఆధ్వర్యంలో పలువురు కాపు నాయకులు ముద్రగడ పద్మనాభం భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాపు సామాజిక వర్గ హక్కుల సాధన కోసం ముద్రగడ పద్మనాభం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం కాపు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక కాపు నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన రామతీర్థం బ్రహ్మోత్సవాలు

**తెప్పోత్సవంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



నెల్లూరు, జులై 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి 10 గంటలకు తెప్పోత్సవంతో వైభవంగా ముగిశాయి. జులై 6వ తేదీ నుంచి 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవాల ముగింపు వేడుకల్లో కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రజలందరిపై స్వామివారి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు. దర్శనానంతరం తెప్పోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చినప్పటికీ, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎంతో క్రమశిక్షణతో, వైభవోపేతంగా ఉత్సవాలను నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక నాయకులను, వివిధ శాఖల అధికారులను, ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, ఆలయ చైర్మన్ సురేష్, ఆవుల వాసు, రవి చంద్ర, రమేష్, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరు లో కాపు నేత ముద్రగడ పద్మనాభం కు ఘననివాళులు

**మొగల్తూరు కాపు సంఘం నేతలు**





మొగల్తూరు జూలై 15 జన సముద్రం

రాష్ట్ర కాపు సంఘ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి చెందడం పట్ల బుధవారం ఉదయం మండల కేంద్రమైన మొగల్తూరు లో కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం నాకు ఘనంగా ఆ సంఘ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో కాపుల సంక్షేమానికి పద్మనాభం చేసిన కృషిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘ ప్రతినిధులు లక్కు బాలాజీ, మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ మెండు రాజేష్, ఆదూరి సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ మైలాబత్తుల రాంబాబు, మాజీ వైస్ ప్రెసిడెంట్ బోనం నరసింహరవు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, దేశం శెట్టి శ్రీనివాస్, కొత్తపల్లి నాగరాజు, లక్కు బాబి, ముక్కు పుల్లయ్య నాయుడు, కొత్తపల్లి బాబి, దూసనపూడి సత్యనారాయణ, కొత్తపల్లి ఆంజనేయులు, ఆకన ఫణి, చల్లా ముత్యాలరావు, దూసనపూడి దొరబాబు, మేడిచర్ల రాజు, లక్కు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాతృత్వం కోసం ఎంతో ఎదురుచూశా: సమంత



మాతృత్వం కోసం ఎంతో ఎదురుచూశానని అగ్ర కథానాయిక సమంత అన్నారు. ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాతృత్వంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చాలా ఉత్సాహంగా ఉంది. నేను ఈ క్షణం కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నాను. 'అమ్మ' అనే పిలుపు కోసం ఎంతో పరితపించాను. అందుకే ఈ ప్రయాణంలో నా సర్వస్వం అందించడానికి సిద్ధంగా ఉన్నాను (Samantha about motherhood). నేను జీవితంలో ప్రతి విషయంలోనూ ఆసక్తిగా ఉంటాను. ఈ ప్రయాణంలో కూడా ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నాను. ప్రతి రోజూ కొత్తగా అనిపిస్తోంది. ఇకపై రాబోయే వాటన్నింటినీ స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను" అని తెలిపారు. ప్రస్తుతం సమంత (ఝఖిఖత్ష్ఝు) తన ఆరోగ్యం కోసం కొంతకాలం సినిమాల నుంచి విరామం తీసుకున్నారు. తన కెరీర్ గురించి సమంత మాట్లాడుతూ.. "20 ఏళ్ల తర్వాత ఎవరైనా నా సినిమాల్లో ఏదో ఒకదాన్ని చూసి ఆనందంగా ఎంజాయ్ చేస్తే అది నాకు గొప్ప అవార్డుతో సమానం. ఈ కలెక్షన్స్ కూడా ఆ అవార్డు ముందు తక్కువే. రిస్క్ తీసుకునే నటిగా, మంచి కథలను నమ్మిన వ్యక్తిగా ప్రజలు నన్ను గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నా. సినిమా రంగంలోకి కొత్త వారు రావడానికి, వారిని ప్రోత్సహించడానికి నేను చిన్న మార్పునైనా చేశానని వాళ్లకి తెలిస్తే చాలు" అని తెలిపారు. ఇక ఆమె తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై కొత్త వారికి అవకాశాలు ఇస్తూ సినిమాలు నిర్మిస్తోన్న విషయం తెలిసిందే.

# ఏటి గట్టున సంజయ్ దత్



కథానాయకుడు సాయిదుర్గా తేజ్ 'సంబరాల ఏటి గట్టు' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు. రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కే నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. తాజాగా ఈ చిత్ర ఆఖరి షెడ్యూల్ హైదరాబాద్‌లో మొదలైంది. దీనిలో భాగంగా ప్రత్యేకంగా సిద్ధం చేసిన భారీ సెట్లో సాయితేజ్ – సంజయ్‌లపై భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ఇందులో సంజు ప్రతినాయక పాత్రని పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఇది 1940ల నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. ఇందులో సాయితేజ్ ఓ యోధుడిలా శక్తిమంతమైన మాస్ పాత్రలో అలరించనున్నారు. దీన్ని డిసెంబరులో థియేటర్లలోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతమందిస్తుండగా.. వెట్రి పళనిసామి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# 14 నెలలుగా వారణాసి కోసం పనిచేస్తున్నాను: ప్రియాంక చోప్రా



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో సందడి చేయనున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్‌లో ఆమె (ఞ్రతీఅఝఅఝ జప్త్రశీజూతీఝ) ఈ సినిమా గురించి మాట్లాడారు. "నేను 14 నెలలుగా ఈ సినిమా కోసం పనిచేస్తున్నాను. సినిమాను తెరకెక్కించడానికి రాజమౌళి చాలా సమయం తీసుకుంటారనే సంగతి మనందరికీ తెలిసిందే. ప్రతి సన్నివేశాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఈ సినిమాలో (ఝతీఝఅఝంఅ వీశీజఅవ) నేను అద్భుతమైన స్లో మోషన్ జంప్స్ చాలా చేశాను. ప్రస్తుతానికి నేనింతకంటే ఎక్కువ చెప్పలేను" అని తెలిపారు. ఇటీవల కూడా వారణాసి గురించి ప్రియాంక మాట్లాడారు. తాను ఇప్పటివరకు చేసిన సినిమాలకు ఇది పూర్తి భిన్నమైనదని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని కీలక సన్నివేశాల షూటింగ్ పూర్తి చేసినట్లు రాజమౌళి తెలిపారు. అక్టోబరు నాటికి మొత్తం షూటింగ్ పూర్తవుతుందని వెల్లడించారు. ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు పెట్టి, వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి నుంచి ప్రమోషన్స్ ప్రారంభించే అవకాశం ఉంది. ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# 'జన నాయగన్' రిలీజ్ డేట్ ఫిక్స్.. బుకింగ్ యాప్ పోస్టర్




తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ అభిమానులకు శుభవార్త. ఆయన కీలక పాత్రలో నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' విడుదల తేదీ ఖరారైంది. జులై 23న ఈ మూవీ విడుదల చేయనున్నట్లు ఓ టికెట్ బుకింగ్ యాప్ ప్రకటించింది. దీంతో సామాజిక మాధ్యమాల వేదికగా విజయ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ మూవీ సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఈ మధ్యలో కోర్టు కేసులు, విచారణలు, సీబీఎఫ్‌సీ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్) పునః పరిశీలన తర్వాత ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్‌ను సెన్సార్ బోర్డు జారీ చేసింది. దాదాపు 183 నిమిషాల నిడివితో 'జన నాయగన్' ప్రేక్షకుల ముందుకు రానుంది. హెచ్.వినోద్ దర్శకత్వంలో ముస్తాబైన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మించారు. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు కీలక పాత్ర పోషించింది.



# పాత రోజుల్ని గుర్తు చేసింది... మిస్టర్ మిడిల్‌క్లాస్

"ఎంత ధనవంతులైనా ఏదో ఒక సందర్భంలో మధ్య తరగతి జీవితాన్ని అనుభవించినవారే. ఆ జీవితాల వెనకుండే కష్టాల్ని వినోదాత్మకంగా తెరపైకి తీసుకు రావడం ఓ గొప్ప కళ" అన్నారు శ్రీకాంత్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. లయ కథానాయిక. జి.నాగేశ్వర్ రెడ్డి దర్శకుడు. జీకే, సీఎన్ నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుక జరిగింది. సినీ ప్రముఖులు వి.వి.వినాయక్, దశరథ్, కోన వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ "వేంకటేశ్వర స్వామి పాత్ర లేకపోతే ఈ సినిమానే లేదు. అలాంటి గొప్ప పాత్రని రాజేంద్రప్రసాద్ చేశారు. ఈ సినిమా ప్రయాణం నా పాత రోజుల్ని గుర్తు చేసింది" అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఇలాంటి గొప్ప పాత్ర చేసే అవకాశం రావడం నా అదృష్టం. శ్రీకాంత్‌తో 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి' మొదలుకొని పలు విజయవంతమైన సినిమాలు చేశా" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "శ్రీకాంత్‌తో సినిమా చేయడం నాకు ఎప్పుడూ హాయిగా ఉంటుంది. రాజేంద్రప్రసాద్ ఈ సినిమాకి వెన్నెముకలా నిలిచారు" అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు అలీ, ధనరాజ్, పృథ్వీరాజ్, ఛాయాగ్రాహకుడు అంజి, సంగీత దర్శకుడు సాయికార్తీక్‌తో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

# తుంబాడ్ కొత్త అధ్యాయం... అలియాకి స్వాగతం

ఈ మధ్య యాక్షన్ ప్రాధాన్యమున్న చిత్రాలతోనే తెరపై మెరిసి ప్రేక్షకుల్ని అలరించింది బాలీవుడ్ అందాల తార అలియా భట్. ఇప్పుడామె తదుపరిగా హారర్ జానర్‌తో భయపెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తాజాగా కొత్త కబురు వినిపించింది. సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హారర్ చిత్రం 'తుంబాడ్ 2'లో అలియా భాగమైనట్లు ఆ చిత్రబృందం అధికారికంగా పంచుకుంది. 'ఒక కొత్త అధ్యాయం మొదలవుతోంది.. వెల్‌కమ్ అలియా' అనే వ్యాఖ్యలతో ఈ విషయాన్ని ఇన్‌స్టాలో వెల్లడించింది. 2018లో రాహి అనిల్ బార్వే తెరకెక్కించిన 'తుంబాడ్' చిత్రం విమర్శకుల ప్రశంసలు పొందిన సంగతి తెలిసిందే. దానికి సీక్వెల్‌గా రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది డిసెంబరు 3న విడుదల కానుంది. సోహుమ్ షా, నవాజుద్దీన్ సిద్ధిఖీ నటిస్తున్న ఈ చిత్రానికి ఆదేశ్ ప్రసాద్ దర్శకుడు. పెన్ స్టూడియోస్, సోహుమ్ షా ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ సందర్భంగా అలియా.. "తుంబాడ్' తొలిసారి చూసినప్పుడే నా మదిలో నిలిచిపోయింది. చాలా తక్కువ చిత్రాలు అలా సహజంగా ప్రేక్షకుల్ని కథలో లీనమయ్యేలా చేసే ప్రపంచాన్ని సృష్టిస్తాయి. ఇప్పుడా ప్రపంచంలో భాగం కావడం ప్రత్యేకంగా అనిపిస్తుంద"ని చెప్పినట్లు బాలీవుడ్ వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకు అలియా సరైన ఎంపికని, ప్రేక్షకులు ఆమెను మునుపెన్నడూ చూడనంత ప్రత్యేకంగా ఇందులో చూపించనున్నట్లు చిత్రవర్గాలు తెలిపాయి.



## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన జనసైనికులు




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, జూలై 15;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బూసా రామాంజనేయులు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని ఎర్రబాలెం అడ్డరోడ్డు (శివలింగాపురం) వద్ద ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం లో బుధవారం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల ముంబైలో పవన్ కళ్యాణ్ కి శాస్త్ర చికిత్స విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని ప్రజాసేవలో తన కర్తవ్యాన్ని కొనసాగించాలని ఆంజనేయ స్వామివారిని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల వెంకటేష్, గోనుగుంట్ల నాగేశ్వరరావు, నాగవాసు, యు.శంకర్, పురోహితులు మండ్లి నాగయ్య మరియు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 17న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్: కలెక్టర్

**నెల్లూరు, జులై 15, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.**
ఈ నెల 16వ తేదీ (గురువారం)నిర్వహించాల్సిన ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పల్లె వీక్షణ కార్యక్రమం కారణంగా 17వ తేదీ (శుక్రవారం) కు వాయిదావేశామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ విషయాన్ని ఉద్యోగులందరూ గమనించి ఈనెల 17వ తేదీన ఉదయం 11 గంటలకు తిక్కన ప్రాంగణంలో జరిగే ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో తమ సమస్యలను తెలియజేయవచ్చునన్నారు.


## వైభవంగా ముగిసిన రామతీర్థం బ్రహ్మోత్సవాలు
## తెప్పోత్సవంలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, జులై 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి 10 గంటలకు తెప్పోత్సవంతో వైభవంగా ముగిశాయి. జులై 6వ తేదీ నుంచి 9 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ ఉత్సవాల ముగింపు వేడుకల్లో కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రజలందరిపై స్వామివారి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు. దర్శనానంతరం తెప్పోత్సవంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చినప్పటికీ, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎంతో క్రమశిక్షణతో, వైభవోపేతంగా ఉత్సవాలను నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక నాయకులను, వివిధ శాఖల అధికారులను, ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, ఆలయ చైర్మన్ సురేష్, ఆవుల వాసు, రవి చంద్ర, రమేష్, పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను వెంటనే తొలగించండి

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**



బోగారం నుంచి వన్నిగూడ వెళ్లే దారిలో కొన్ని రోజుల క్రితం కరెంట్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను నరికించి రోడ్డు పైన వేశారని ప్రజలు చెబుతున్నారు.
ఆ రోడ్డు పై ఉన్న చెట్ల కొమ్మలను వెంటనే తొలగించకపోతే రాత్రి వేళలో వచ్చే వాహన దారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆగ్రహం వక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా ఆ చెట్ల కొమ్మలను తొలగిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.




## మాచర్ల రూరల్ సీఐగా ఎం.వేణు బాధ్యతలు స్వీకరణ

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 15**
మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఎం.వేణు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేసేలా విధులు నిర్వహిస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం తప్పదన్నారు. శాంతి భద్రతల పరిరక్షణె తమ ధ్యేయం అన్నారు. ఈ నేపథ్యంలో నూతన సీఐ వేణును రూరల్ పరిధిలోని పలువురు ఎస్సైలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బిడ్డల బంగారు భవిష్యత్తే చంద్రబాబు ధ్యేయం..!



**- సమాజంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకం..!**
**- జూలకంటి బ్రహ్మానందరెడ్డి..**

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 15**
రాష్ట్రంలో బిడ్డల బంగారు భవిష్యత్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే జూలకింటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులోని స్వామి వివేకానంద ధ్యాన మందిరం నందు మహిళా, శిశు సంక్షేమ శాఖ మాచర్ల ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందజేస్తున్న ఇండక్షన్ స్టవ్, వంట సామాన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడీ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అంగన్వాడీల పాత్రలతో కీలకమని,భావితరం మంచి పౌరులను తీర్చిదిద్దాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్య, వైద్యానికి పెద్దపీటవేస్తున్నారని గుర్తు చేశారు. కత్తి మీద సాములా సంక్షేమం,అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ.. సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు. వచ్చే ఏడాది నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి,ప్రగతిని పరుగులు పెట్టిస్తామని ధీమా వ్యక్తం చేస్తారు. ఉద్యోగ,ఉపాధి అంశాల్లో ఎంతో ముందు జాగ్రత్తతో వ్యవహరిస్తున్నారని, పెట్టుబడులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీ నాగమల్లేశ్వరి,సిడిపివో కృష్ణవేణి, మోడల్ ఆఫీసర్ అరుణ,ఈవో ఆది లక్ష్మీ, సూపర్వైజర్లు అన్నపూర్ణ, ఉమా,దుర్గ,నాగేందం,మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు యాదవ్,పార్టీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజినేయరెడ్డి,కజ్జం సైదయ్య,పట్టణ అధ్యక్షులు దుర్గారావు, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిళ్ళ పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి నారాయణ.

**- పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో నారాయణ గ్రూప్స్ మరో సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ హైస్కూళ్లలో చదువుతున్న 7 వేల మంది విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి విఆర్సీ మైదానం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఏర్పాట్లను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.**



**నెల్లూరు, జూలై 14: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నారాయణ గ్రూప్స్ ఆధ్వర్యంలో నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ హైస్కూళ్లలో చదువుతున్న 7 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. రూ.6 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమం కోసం విఆర్సీ మైదానంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టగా, వాటిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మంగళవారం రాత్రి స్వయంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ, "పేదరికం చదువులకు అడ్డంకి కాకూడదు" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తాను చిన్నతనంలో పేదరికం కారణంగా చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని, అలాంటి కష్టాలు నేటి పేద విద్యార్థులు అనుభవించకూడదనే సంకల్పంతో విద్యారంగంలోసేవాకార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.
యువనేత నారా లోకేష్ విద్యాభివృద్ధిపై ఉన్న ఆలోచనలకు అనుగుణంగా నెల్లూరు నగరంలోని 15 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైనమౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
అదే క్రమంలో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత నిధుల నుంచి రూ.6 కోట్ల వ్యయంతో 7 వేల సైకిళ్లను కొనుగోలు చేసి పంపిణీకి సిద్ధం చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు విద్యార్థుల్లో చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
విఆర్సీ మైదానంలో జరుగనున్న ఈ భారీ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, నారాయణ గ్రూప్స్ ప్రతినిధులు హాజరుకానున్నారు. కార్యక్రమం విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు.

## గత పాలకులకు విజన్ లేదు-మంత్రి నారాయణ

**- చెత్తరహిత ఏపీ దిశగా వేగంగా అడుగులు**
**- జూలై నెలాఖరుకల్లా రాష్ట్రంలోని లెగసీ వ్యర్థాల తొలగింపు పూర్తి**
**- దొంతాళి డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి నారాయణ**



**నెల్లూరు, జూలై 15: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
ఆంధ్రప్రదేశ్‌ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని, గత ప్రభుత్వం వదిలివెళ్లిన లెగసీ వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాళి డంపింగ్ యార్డును బుధవారం పరిశీలించిన ఆయన, అక్కడ నిర్మాణంలో ఉన్న ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ పనులను పర్యవేక్షించారు. పనులు శరవేగంగా సాగుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలపై చెత్త పన్ను భారం మోపడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 153 లక్షల టన్నుల లెగసీ చెత్తను వదిలి వెళ్లిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో 130 లక్షల టన్నుల చెత్తను తొలగించిందని, మరో 23 లక్షల టన్నుల వ్యర్థాల ప్రాసెసింగ్ కొనసాగుతోందని తెలిపారు. జూలై నెలాఖరుకల్లా రాష్ట్రంలో పేరుకుపోయిన లెగసీ చెత్తను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు.గుంటూరు, విశాఖపట్నంలోని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో రోజుకు 2,800 టన్నుల చెత్తను శుద్ధి చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు. 2014లో మంజూరైన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను గత పాలకులు రద్దు చేయడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఆ ప్లాంట్లు పూర్తయి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే 7 వేల టన్నుల చెత్తను అదే రోజు శుద్ధి చేసే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. అవగాహన, దూరదృష్టి లేకపోవడంతోనే గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని విమర్శించారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మరో ఆరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరయ్యాయని, వాటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 107 ఘన వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్ల నిర్మాణం జరుగుతోందని, పూర్తయిన ప్రాసెసింగ్ ప్లాంట్లను ఈ నెల 18న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.
దొంతాళి డంపింగ్ యార్డులోని లెగసీ వ్యర్థాలను ఈ నెలాఖరుకల్లా పూర్తిగా ప్రాసెస్ చేసి తొలగిస్తామని మంత్రి చెప్పారు. ఇదే ప్రాంతంలో జిందాల్ కంపెనీ ఆధ్వర్యంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని, రెండేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఆ ప్లాంట్ ప్రారంభమైన తర్వాత 100 కిలోమీటర్ల పరిధిలోని మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్తను రోజువారీగా శుద్ధి చేసి విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తామని వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌తోనే ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, చెత్తరహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సీఈ వేణుగోపాల్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మహేష్, అదనపు కమిషనర్ హిమబిందు, ఎస్ఈ జానీ, జిందాల్ కంపెనీ జనరల్ మేనేజర్ రామకృష్ణ, జిగ్మా కంపెనీ ప్రతినిధులు, టీడీపీ నేత దొడ్డపనేని రాజానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణకు దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు
## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నెల్లూరు, జూలై 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**





మాతా- శిశు సంరక్షణా పోషకాహార కేంద్రాలైన అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ వెల్లడించారు. బుధవారం నాయుడుపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరించే కార్యక్రమంలో
ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఉన్న 216 కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేయడంతో పాటు, టాటా ట్రస్ట్ సహకారంతో 277 మంది లబ్ధిదారులకు బాలామృతం ప్లస్ కిట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఇండక్షన్ స్టవ్ లతో అగ్నితో అవసరం లేకుండా, పొగ వంటి కాలుష్యం లేని వాతావరణం పోషకాహారాలు తయారు చేయవచ్చున్నారు. అదేవిధంగా టాటా ట్రస్ట్ సరఫరా చేసిన పోషక పదార్థాలున్న బాలామృతం గర్భిణి, బాలింత, చిన్నారులకు మంచి బలవర్ధక ఆహారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధి, గర్భిణీ, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు మంచి ఆహార పదార్థాలు అందజేస్తుందన్నారు. ఈ కేంద్రాల ద్వారా మాత -శిశు సంరక్షణతో పాటుగా మరణాలు రేటు కూడా తగ్గేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే విజయ శ్రీ చిన్నారులకు తల్లిలా బాలామృతాన్ని అందించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి వసంత భాయి, సిడిపిఓ , ఉమా మహేశ్వరి, జ్యోతి కిరణ్, నోడల్ ఆఫీసర్ వసంతి, అంగన్వాడీ సిబ్బంది ఎమ్మెల్యేను శాలువా కప్పి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు 786 రఫీ, టిడిపి నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం ఘనంగా నిర్వహణ




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 15**
నాగార్జునసాగర్: ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం సందర్భంగా ఏ.పీ. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, నాగార్జునసాగర్‌లో మంగళవారం ప్రిన్సిపాల్ డా. ఎం. హేమబార రెడ్డి ఆధ్వర్యంలో, వృత్తి విద్యా శిక్షకులు ఎస్‌కే. మొహమ్మద్ ఈసుబు సమన్వయంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
**ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,**
నేటి పోటీ ప్రపంచంలో యువతకు విద్యతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యాలు కూడా అత్యంత అవసరమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలను సొంతం చేసుకోవడంతో పాటు స్వయం ఉపాధి దిశగా కూడా యువత ముందుకు సాగవచ్చని పేర్కొన్నారు.
వృత్తి విద్యా శిక్షకులు ఎస్‌కే. మొహమ్మద్ ఈసుబు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రాధాన్యం, సాంకేతిక మరియు వృత్తిపరమైన శిక్షణ అవసరం, ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించారు.
భవిష్యత్‌లో విజయవంతమైన వృత్తి జీవితానికి నైపుణ్యాలే బలమైన పునాదిగా నిలుస్తాయని వివరించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ నైపుణ్యాభివృద్ధి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,జూలై 16,2026

## మాచర్ల రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణు కు శుభాకాంక్షలు తెలియజేసిన నవులూరి

**జన సముద్రం న్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూలై 15:**
మాచర్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వేణు కు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, బాధితులకు న్యాయం చేసేలా విధులు నిర్వహించాలని, ఫ్యాక్షన్ ను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేసి శభాష్ అనిపించుకోవాలని అన్నారు.


వేణు, మాచర్ల రూరల్ నూతన సీఐ.


నవులూరి శివారెడ్డి, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

## తారు రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే జూలకంటి కి కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి


మంచికల్లు గ్రామానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వేయించిన కొత్త తారు రోడ్డు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 15;**
గత 25 సం.ల నుండి తారు రోడ్డు పాడై, గోతులమయంగా ఉన్న రోడ్డు ను బాగు చేయించాలనే విషయాన్ని గత వైసీపీ ప్రభుత్వం హయాంలో గ్రామస్తులు పలుమార్లు కోరినా స్పందన లేదు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని మంచికల్లు గ్రామానికి ఎమ్మెల్యే గా గెలిచిన మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గ్రామస్తులు పడుతున్న ఇబ్బంది ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి తీసుకెళ్లి ఆ గ్రామానికి నూతన తారు రోడ్డు ను వేయించినందుకు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన తారు రోడ్డు ను వేయించటం పట్ల మంచికల్లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ముద్రగడ పద్మనాభం మృతి పట్ల సంతాపం తెలిపిన ఏపీ నాయుడు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 15;**
కాపు ఉద్యమ నేత, వైకాపా నాయకుడు, ఉమ్మడి ఏపీ రాష్ట్ర మంత్రి, ముద్రగడ పద్మనాభం మృతి చెందారని విషయం తెలుసుకున్న చంద్రబోస్ సేవా సమితి వ్యవస్థాపకులు, దేవికా గ్రూప్స్ అధినేత ఏపీ నాయుడు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



## మనుబోలు పోలీస్ స్టేషన్ లాకప్ డెత్ పై సమగ్ర విచారణ జరపాలి కెవిపిఎస్



**నెల్లూరు, జులై 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు జిల్లా మనుబోలు పోలీస్ స్టేషన్లో జరిగిన పోలీస్ కస్టడీ మరణం అత్యంత దిగ్భ్రాంతి కరమైన ఘటన అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంప సుధీర్ కుమార్ పేర్కొన్నారు, ఈ ఘటనపై తక్షణమే నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు,
బాధ్యులైన పోలీస్ అధికారులపై శాఖపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, బుధవారం ఆయన కెవిపిఎస్ నాయకులతో కలిసిచనిపోయినఏడుకొండలుభార్యను పరామర్శించారు. పోలీస్ కస్టడీలో జరిగే మరణాలు మానవ హక్కుల ఉల్లంఘనలేనని, ముఖ్యంగా బలహీన వర్గాలు, దళితుల పై అక్రమ నిర్బంధాలు, హింసాత్మక చర్యలు ఎక్కువ అవుతున్నాయని, ఇటువంటి ఘటనలను కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## బిజెపి యువత జిల్లా కార్యదర్శి రమణ గౌడ్ కు ఘనంగా సత్కారం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 15:**
రాజంపేట అసెంబ్లీ ఒంటిమిట్ట మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బుధవారం బీజేపీ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు భాను ప్రకాష్ రాజు మరియు నందలూరు మండల అధ్యక్షులు చుక్క శ్రీనివాసుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ యువజన విభాగం కడప జిల్లా కార్యదర్శిగా నియమింపబడిన రమణ గౌడ్ ను సన్మానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు తోట ధీరజ్ అడ్వకేట్ మరియు ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్ జై కుమార్ రెడ్డి మురళి గారు, ఒంటిమిట్ట మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ , కట్టహరి రాయల్ మరియు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.








## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి భేటీ

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 15:**
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోకడపవిమానాశ్రయంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల గురించి మంత్రి నారా లోకేష్ జడ్పిటిసి తో చర్చించారు.

## గణేష్ ఘాట్ ను సుందరంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు, జులై 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు రూరల్ పరిధిలోని ఇరుకలల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్దనున్న గణేష్ ఘాట్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు, బుధవారం ఆయన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఘాట్ ను తన శక్తికి మించి అభివృద్ధి చేశానని అన్నారు. హైదరాబాద్ తరహాలో నెల్లూరు నగరంలో గణేష్ నిమజ్జనాన్ని నిర్వహిస్తామన్నారు. గణేష్ ఘాట్ ను రాబోవు రోజుల్లో పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతామన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఘాట్ ను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కువకొల్లు విజయలక్ష్మి, బిజెపి నాయకులు సురేందర్ రెడ్డి, ఈశ్వరయ్య, విజయ్ కుమార్, టిడిపి నాయకులు విష్ణుప్రియ, ఉచ్చూరు సురేష్ పాల్గొన్నారు.





## నేడు పులికల్లులో పల్లెవీక్షణం

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, జూలై 15 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేపట్టిన "పల్లెవీక్షణం" కార్యక్రమం ఈనెల 16న గురువారం పొదలకూరు మండలం పులికల్లు గ్రామంలో నిర్వహించనున్నారు.
ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలను సమీక్షించనున్నారు.
పర్యటనలో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఏపీఎంఐపీ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని కలెక్టర్ పరిశీలిస్తారు. అనంతరం వీబీజీ రాంజీ కాలువ (జలధారజలహారతి) పనులను సందర్శించి పురోగతిని సమీక్షిస్తారు.
అలాగే అంగన్‌వాడీ కేంద్రం, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్, తాగునీటి నాణ్యత పరీక్షలు, పశువుల తాగునీటి తొట్టి, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ (ఎస్‌డబ్ల్యూపీసీ) షెడ్, వెంకటాపురం గ్రామంలోని పశువుల షెడ్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వనున్నారు.
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదర్శ రైతుతో కలెక్టర్ ముఖాముఖినిర్వహించి,వ్యవసాయంలోఅనుసరిస్తున్న వినూత్న పద్ధతులపై చర్చించనున్నారు.
డీఆర్‌డీఏ (వెలుగు) ఆధ్వర్యంలో కెనరా బ్యాంకు ద్వారా 16 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.16 లక్షల స్త్రీ శక్తి రుణాలను పంపిణీ చేయనున్నారు.
పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు, పశుగ్రాసాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.
చివరగా గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలు, వినతులను నేరుగా స్వీకరిస్తారు. ఈ పల్లె వీక్షణ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొంటారు.



## అండగా ఉంటా.. బాధితుడికి ఎమ్మెల్యే భరోసా

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 15**
విజయపురిసౌత్: అండగా ఉంటానని అధైర్య పడొద్దని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బాధితుడికి భరోసా ఇచ్చారు.విద్యుత్ స్తంభం పైనుంచి జారిపడి తీవ్ర గాయాలు పాలై మంచానికే పరిమితం అయిన కొప్పునూరు కు చెందిన వర్రె రంగనాయకులను ఎమ్మెల్యే బుధవారం పరామర్శించారు. రంగనాయకులు స్వగృహానికి వెళ్లి బాధితుడితో ఎమ్మెల్యే మాట్లాడారు.కుటుంబ సభ్యులు రంగనాయకులు పరిస్థితిని ఎమ్మెల్యే కు వివరించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి,జల్లెల పెద అంజి,నెమిలితోక వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






## వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలు ప్రాజెక్టు పోలవరం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారపురెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి

**నెల్లూరు, జులై 15, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి కలలు ప్రాజెక్టు పోలవరం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 33% పనులు పూర్తయి అన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి కొన్ని ప్రాజెక్టులు నిధులు లేక పూర్తి చేయలేదని కేంద్రం ప్రత్యేక చట్టం తెచ్చి కేంద్రమే
ఈ ప్రాజెక్టులకు సంబంధించి నిధులు
సమకూరుస్తుందని చట్టం
చట్టం చేసిందన్నారు. అందులో భాగమే ఈ పోలవరం ప్రాజెక్టు అని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు ను సందర్శించి మార్చి 31వ తేదీలోగా పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఏమి పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత 37 సార్లు పోలవరం ప్రాజెక్టు సందర్శించడం జరిగిందన్నారు. కానీ ఆ ప్రాజెక్టుకు సంబంధించిన నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. పోలవరం వాస్తవంగా నిర్మించండి మెప్పు కోసం కాదని ఆయన హితవు పలికారు. అయోధ్య అయోధ్య విరాళాల దోపిడీపై బిజెపి మౌనం మేడాలని దానిపై దర్యాప్తు జరిపించాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యరాలు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు డాక్టర్ యశోదర, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాల సుధాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకుడు సంజయ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## కాపు నేత ముద్రగడ పద్మనాభం మరణం రాష్ట్రానికి తీరని లోటు

## వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు




**నరసాపురం జులై 15 జనసముద్రం ప్రతినిధి**

ముద్రగడ పద్మనాభం అకాల మరణానికి చింతిస్తూ పశ్చిమగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో, ఇలపకూరు మాజీ సర్పంచ్ చిలుకూరి దత్తాత్రేయ వర్మ. చాగంటి సత్యనారాయణ. పప్పుల రామారావు. కామన బుజ్జి. కావలి నాని. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ షేక్ బుల్లి మస్తాన్. పతివాడ మార్కండేయులు. నరసాపురం నియోజికవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన టిడిపి నాయకుడు దిలీప్




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 15:**

ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దిలీప్ కడప ఎయిర్ పోర్ట్ లోమర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారి ఇరువురు చర్చించారు.

## లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులపై చైర్మన్ దిశానిర్దేశం



**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూలై 15:**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మంగళవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి. షఫీ నాయక్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, రైతులకు కల్పించాల్సిన వసతులు మరియు రాబోయే కాలంలో తీసుకోవాల్సిన చర్యలపై చైర్మన్ మరియు కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ షఫీ నాయక్ కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజా క్షేత్రంలో మార్కెట్ యార్డ్ పాత్రను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు కృష్ణ , కొండయ్య ,రామాంజనేయులు, విజయలక్ష్మి,సుజాత, నాయక్,కృష్ణమ్మ విజయలక్ష్మి,హరి, సాలమ్మ , మల్లి, వేదవతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గురజాల నూతన సిఐ గా మురళి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, గురజాల, జూలై 15;**

గురజాల నూతన సిఐగా మురళి గురజాల పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

ఈయన ప్రకాశం జిల్లా దర్శి లో ఎస్సై గా విధులు నిర్వహించి, పదోన్నతిపై గురజాల సిఐగా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ సిఐగా పనిచేసిన భాస్కర్ విఆర్ఓ బదిలీ అయ్యారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి - డా. ఎస్ఎండి షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి, జన సముద్రం న్యూస్ జూలై 15**

లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఈరోజు రైతులకు సబ్సిడీ వేరుశెనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ డా. ఎస్ఎండి షఫీ నాయక్ హాజరై, రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా చైర్మన్ డా. ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతులు సాగులో ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందజేస్తుందని తెలిపారు. "కూటమి ప్రభుత్వం ఎప్పటికీ రైతుల పక్షమే" అని ఆయన ఉద్ఘాటించారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వలిమ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డీ



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 15**

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నపాడు గ్రామం కు చెందిన చాన్ భాషా కుమారుడు వలీమా వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ముందస్తు సమాచారం లేకుండా కరెంట్ కనెక్షన్లు తొలగించడం దారుణం

## సమస్య పరిష్కరించకపోతే ధర్నా: డాక్టర్ షేక్ మహబూబ్ వలి



**మార్కాపురం, జూలై 15 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం మండలం జమ్మనపల్లి ఎస్సీ పాలెంలో పాత విద్యుత్ బకాయిల పేరుతో ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా దాదాపు 30 కుటుంబాల విద్యుత్ కనెక్షన్లను తొలగించడం అమానుషమని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామస్తుల ఫిర్యాదు మేరకు జమ్మనపల్లి ఎస్సీ పాలెంను సందర్శించిన ఆయన బాధిత కుటుంబాలతో మాట్లాడి సమస్యను పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత ఏఈతో మాట్లాడి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కనెక్షన్లు తొలగించడం సరికాదని తెలిపారు. అధిక విద్యుత్ బిల్లుల కారణంగా కొందరు కుటుంబాల పెన్షన్లు కూడా నిలిచిపోయాయని గ్రామస్తులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, రోజువారీ కూలీపై ఆధారపడే పేద కుటుంబాలకు రూ.8 వేల నుంచి రూ.40 వేల వరకు బిల్లులు విధించడం తీవ్ర భారమని అన్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన గృహ విద్యుత్ రాయితీలను పాత బకాయిలుగా చూపిస్తూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలపై ఒత్తిడి తేవడం అన్యాయమని విమర్శించారు. బిల్లులు చెల్లించలేని పరిస్థితిని అర్థం చేసుకోకుండా విద్యుత్ కనెక్షన్లు తొలగించడం సరైన విధానం కాదన్నారు. బాధిత కుటుంబాలకు వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట శాంతియుత ధర్నా నిర్వహించడంతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జమ్మనపల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 10వ వార్డు లో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వినుకొండ, జూలై 15;**









ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ నేతృత్వంలో వినుకొండ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు లోని ముఖ్యమైన సమస్యల గురించి తక్షణ పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్ కి బుధవారం వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రం లోని వివరాలు.. వార్డులోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉండటం వల్ల ఇళ్ళ ముందు మురుగు నీరు నిలిచిపోయి, దుర్గంధం వెదజల్లుతూ దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు కారణం అవుతున్నది. వార్డు అంతా కుక్కల మయమై దారిన వచ్చే పోయే వారిపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. అలాగే కోతులు కూడా తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి ఇళ్లల్లో చొరబడి వస్తువులు తీసుకెళుతున్నాయి. ఎవరైనా వాటిని తోలే ప్రయత్నం చేస్తే తిరగబడి కరుస్తున్నాయి. అలా కరిసిన సంఘటనలకు కూడా ఇక్కడ ప్రత్యక్ష సాక్ష్యాలు ఉన్నాయి. కొన్నిచోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. ఫలితంగా రాత్రులు వీధులు చీకటిమయమై దొంగలకు అనువైన పరిస్థితి కలిగిస్తున్నాయి. ఈ మధ్యకాలంలోనే కొన్ని దొంగతనాలు కూడా జరిగాయి. అందువలన ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కాబట్టి సమస్యలన్నిటిని త్వరగా పరిష్కరించాలని కోరడమైనది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ముట్లూరి యెహోషువ కి పాలపోగు లాజర్ కి, పి.భాస్కర్ కి( సిపిఎం లిబరేషన్ ) మరియు మణి మొదలగు వారందరికీ ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కమిటీ తరఫున ధన్యవాదములు తెలియజేస్తున్నాను

అలాగే వినతిపత్రం అందుకొని, సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ కి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాని అన్నారు. అయితే వార్డులో ఉన్న ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలని మరియొకసారి కమిషనర్ కి విజ్ఞప్తి చేస్తున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ పల్నాడు జిల్లా కన్వీనర్ పులిమల రూబెన్ తెలిపారు.

## గోదావరి పుష్కరాల పనుల పై మున్సిపల్ అధికారులతో సమావేశం

## అధికారులకు పలు సూచనలు చేసిన నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్






**నరసాపురం జూలై 15 జనసముద్రం ప్రతినిధి**

నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు రాబోయే గోదావరి మహా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణాభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా మంజూరు కానున్న నిధులకు సంబంధించిన అంచనాలు వెంటనే సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో 100 శాతం మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పార్కులను ఆధునికీకరించాలని, అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, ఎల్ ఎస్ ఆర్ పథకం ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా వివరించి, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకుని రుసుము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అమృత్ 2.0 పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.125.64 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున, కాంట్రాక్టర్లు వెంటనే పనులు ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులను ఆదేశించారు. రాబోయే పుష్కరాల దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తుగా మంజూరు చేసిన రూ.15 లక్షల నిధులతో ఘాట్లకు అనుసంధానంగా ఉన్న రహదారులను పునర్నిర్మించాలని సూచించారు. అలాగే ఎస్ టి పి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని రెవెన్యూ శాఖ సహకారంతో గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పుష్కరాల నాటికి నరసాపురం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అధికారులను ఆదేశించారు.

## వానమ్మ.. వానమ్మా.. నువ్వు ఎక్కడున్నావమ్మా ..?

## ఆకాశం వైపు అన్నదాత దీనాలాపన



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 15;**

"వానమ్మ.. వానమ్మ.. నువ్వు ఎక్కడ ఉన్నావమ్మా నువ్వు?".. ఇది కేవలం గొంతుకల ఆర్తనాదం కాదు.. పల్నాడు జిల్లాలోని లక్షలాది ఎకరాల పంట పొలాల నుంచి వెలువడుతున్న నిట్టూర్పు. వర్షాల కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతు కళ్లు, ఆకాశం వైపు చూసి చూసి కన్నీరు పెడుతున్నాయి.

పగుళ్లు ఇచ్చిన భూమి.. కన్నీరు పెడుతున్న రైతు..

కాలం గడిచిపోతోంది.. ఆకాశం నుంచి ఒక్క చుక్క నీరు రాలడం లేదు. సాగు చేసిన పంటలు వాడిపోతుంటే, అసలు వ్యవసాయ పనులే ప్రారంభించని.. అన్నదాత గుండెల్లో గుబులు రేగుతోంది. పెట్టుబడి పెట్టి, అప్పులు చేసి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. భూమి పగుళ్లు ఇచ్చి, రైతుల కడుపు మంటను ప్రతిబింబిస్తోంది.

రైతుల ఆశలన్నీ ఆ మేఘాల వైపే..

వరుణదేవుడు ఎప్పుడు కరుణిస్తాడా? తమ పంటలను ఎలా కాపాడుకుందామా? అని ప్రతి రైతు ఆందోళన చెందుతున్నాడు. ఒకవేళ వర్షాలు పడకపోతే, ఈ సీజన్‌లో పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు సైతం హెచ్చరిస్తున్నారు.

పంటలు పండాలి.. రైతు ఆనందించాలి

ప్రకృతి వైపరీత్యమో, లేక వరుణదేవుడు ఆలస్యమో.. కారణం ఏదైనా నష్టపోతున్నది మాత్రం రైతే. ఆకాశం వంక చూస్తూ అల్లాడిపోతున్న రైతులకు భరోసా ఇచ్చేదెవరు? ఆ వరుణుడే కరుణించి, చినుకులను కురిపిస్తే తప్పా.. రైతన్న గట్టెక్కే పరిస్థితి కనిపించడం లేదు!

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం ,జూలై 16,2026

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పేరిట రాష్ట్రంలో కొత్త డ్రామాను వైస్సార్సీపీ మొదలెట్టింది.

**- మరాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ను ప్రారంభించింది...నిలిపివేసింది... 3 ఏళ్ళు పట్టించుకోనిది... వెయ్యి కోట్లు దోచేసింది జగన్మోహన్ రెడ్డి.**

**- భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందబోతున్న రాయలసీమ ను చూసి వైస్సార్సీపీ డైవర్షన్ రాజకీయాలు మొదలు పెట్టింది.**

**- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు ఎలాంటి అనుమతులు లేవని తెలిసినా వెయ్యి కోట్ల మట్టి పనులు చేసి దోచుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ది.**

**- రాయలసీమ ఇరిగేషన్ అభివృద్ధి పై ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నా....కూటమి ప్రభుత్వం లో గత 2 ఏళ్లలో 12 వేల 484 కోట్లు ఖర్చు పెట్టాం, రానున్న 3 ఏళ్లలో 10 వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం.**

**- 5 ఏళ్ల వైస్సార్సీపీ పాలనలో ప్రకటించిన 12 లక్షల కోట్ల బడ్జెట్ లో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు జగన్మోహన్ రెడ్డి కేటాయించింది 2 వేల కోట్లు మాత్రమే ! టీడీపీ ప్రభుత్వం తో పోల్చితే పదో వంతు కూడా ఖర్చు చేయని మీరా మమ్మల్ని విమర్శించేది?**

**- పట్టిసీమ... వట్టిసీమ ..నేను అధికారం లోకి వస్తే పట్టిసీమ ను మూసేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి కి పట్టిసీమ బటన్ నొక్కక తప్పలేదు.**

**- సోమశిల గేటుకు వైసీపీ ప్రభుత్వం లో ఒక డబ్బా పెయింట్ వేశారా? కనీసం గేటుకు ఉన్న తుప్పు ఏనాడైనా తుడిచారా? సోమశిల ప్రాజెక్ట్ ను 5 ఏళ్ళు గాలికి ఒదిలేసిన వైసీపీ నేతలు, మేం పనులు మొదలెడుతుంటే హడావుడి చేస్తున్నారు.**

**- 5 ఏళ్ల పాలనలో గేట్ల మరమ్మత్తులకు నిధులు ఇవ్వలేకపోయిన జగన్మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఉందా?**

**- బీద రవిచంద్ర, శాసనమండలి సభ్యులు, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు.**




**నెల్లూరు, జులై 15, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు ఉదయం శాసనమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ....

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇచ్చింది 2020 జూన్ – జులైలో ! నిలిపివేసింది 2021 జులై లో ! మరో మూడేళ్లపాటు వైస్సార్సీపీ ప్రభుత్వం కొనసాగినా అనుమతులు రాకపోతే ఏ మాత్రం సంబంధం లేని తెలుగుదేశం పార్టీ ప్రాజెక్ట్ ను అడ్డుకుందని వైస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందనీ

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తాగునీటి ప్రాజెక్ట్ మాత్రమేనని జీవో తెచ్చుకున్నది వైస్సార్సీపీ ప్రభుత్వమే....

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్ట్ అనుమతులను మూడేళ్లు పట్టించుకోకుండా వదిలేసిన పార్టీ వైస్సార్సీపీ... పెనాల్టీలు కట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.

రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల కోసం ఒక ఏడాదిలో చంద్రబాబు పెట్టిన ఖర్చు ను 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి ఖర్చు చేయలేకపోయారు.

35313 కోట్ల నిధులతో 36 ప్రాజెక్ట్ లను మూడేళ్లలో పూర్తి చేసేందుకు ఇరిగేషన్ కేలండర్ ద్వారా స్పష్టమైన ప్రణాళిక ఇచ్చాం. 5 ఏళ్ల వైస్సార్సీపీ పాలనలో ఇరిగేషన్ అభివృద్ధి ని జగన్మోహన్ రెడ్డి గాలికి వదిలేశారు.

5 ఏళ్ల పాలనలో అదనంగా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వని జగన్మోహన్ రెడ్డి, 3870 కోట్లు వెచ్చించి హంద్రీనీవా ని 2 ఏళ్లలో 1700 నుంచి 3500 క్యూ సెక్కులకు పెంచి చిట్టచివరి ఎకరా కు నీరు అందించిన చంద్రబాబు ను విమర్శించడమా?

పులివెందుల కు కృష్ణా జలాలను తరలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ...5 ఏళ్ల పాలన లో పులివెందుల కు తాగు, సాగు నీరు ప్రాజెక్ట్ లను సైతం పూర్తి చేయలేకపోయారు జగన్మోహన్ రెడ్డి.

రాష్ట్రాన్ని వదిలేద్దాం, రాయలసీమ ను వదిలేద్దాం, సొంత కడప జిల్లా ను వదిలేద్దాం..... కనీసం పులివెందులకి ఐన వెయ్యి ఎకరాలకు అదనంగా నీరు ఇచ్చారా? కనీసం తాగునీటి ప్రాజెక్ట్ అయినా పూర్తి చేశారా జగన్మోహన్ రెడ్డి ?

కడతామని చెప్పిన రాజోలు రిజర్వాయర్ కట్టారా? గండికోట నిర్వాసితులకు 10 లక్షలు ఇచ్చారా? కడపలో స్టీల్ ప్లాంట్ కడితేనే 2024 లో ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మాట మీద నిలబడ్డారా?

మీ తండ్రి రాజశేఖర్ రెడ్డి, ఆత్మీయ సోదరుడు గాలి జనార్ధన రెడ్డి, మరోసారి మీరు శంఖుస్థాపనలు చేశారు, విగ్రహాలు కట్టారు.. మరి 5 ఏళ్లలో స్టీల్ ప్లాంట్ ఎందుకు కట్టలేక పోయారు? నేడు స్టీల్ ప్లాంట్ కడుతున్నది చంద్రబాబు, కూటమి ప్రభుత్వం.

పట్టుసీమ 29/03/2015లో ప్రారంభం కాగా 28/03/2016 కి పూర్తి చేశారు, ఆరు నెలల (18/09/2015) తర్వాత తొలిసారిగా మోటారు ప్రారంభం అయింది. 10 ఏళ్లలో 442 టీఎంసీ లు వినియోగించుకున్నాం. 44 వేల కోట్ల రూపాయల రెవెన్యూ ఏర్పడింది.

పట్టుసీమ వృధా....నేను అధికారం లోకి వస్తే మూసేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి కి పట్టుసీమ బటన్ నొక్కక తప్పలేదు, చివరికి పట్టుసీమ యే దిక్కయింది.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆపింది మేమేనని హరీష్ రావు 2021 లో ప్రకటించారు. అనుమతులు రావని తెలిసీ అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెయ్యి కోట్ల పనులు చేసి దోచుకున్నారు.

రాయలసీమ అంటే వెనుకబాటుతనం, ఫ్యాక్షనిజం, తాగు, సాగు నీరు లేనటువంటి ప్రాంతంగా గుర్తించే పరిస్థితి ని మార్చిన ఘనుడు నారా చంద్రబాబు నాయుడు

రాయలసీమ నుండి ఎంతమంది పాలకులు పాలించినా... ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు చంద్రబాబు చేసిన ప్రయత్నాలతోనే రాయలసీమ అభివృద్ధి పుంజుకుంది.

రాయలసీమ లోని అతికొద్ది వనరులతో వ్యవసాయ, హార్టీ కల్చర్ ను చంద్రబాబు ఏ విధంగా ప్రమోట్ చేశారో, సాగు, తాగునీటి రంగాలను ఏ స్థాయిలో అభివృద్ధి చేశారో రాష్ట్ర ప్రజలు చూశారు.

రాయలసీమ ను రతనాల సీమగా మార్చేందుకు ఆనాడు ఎన్టీఆర్ గాలేరు – నగరి, హంద్రీనీవా, తెలుగుగంగ పథకాలకు శ్రీకారం చుట్టారు, వాటి అభివృద్ధి పనులను చంద్రబాబు కొనసాగించారు.

లక్ష కోట్ల పెట్టుబడులతో ప్రపంచంలో నే అత్యుత్తమైన హార్టీ కల్చర్ హబ్ గా, పరిశ్రమలకు మోడల్ గా రాయలసీమ ను చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారుభారతదేశంలోని పెట్టుబడుల్లో 25 శాతం పైగా ఆంధ్రప్రదేశ్ కి వస్తే, అందులో మూడొంతుల పెట్టుబడులు రాయలసీమ కు కేటాయించిన ఘనత చంద్రబాబుది.

4.58 లక్షల కోట్ల పెట్టుబడులు, 2.76 లక్షల మంది నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసం దేశంలోనే ఒక ప్రాంతానికి(రాయలసీమ) ఇన్ని లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిన ఘనత చంద్రబాబు ది.

పాదయాత్ర లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు "మిషన్ రాయలసీమ" చేపట్టారు నారా లోకేష్ .

ఇరిగేషన్ శాఖ నిధులను పెద్ద ఎత్తున కేటాయించి హెచ్.ఎన్.ఎస్.ఎస్., జి.ఎన్.ఎస్.ఎస్. పెండింగ్ పనులను టీడీపీ ప్రభుత్వం పూర్తి చేస్తోంది.

ఈ విలేకరుల సమావేశంలో అబ్దుల్ అజీజ్, డా.జెడ్ శివ ప్రసాద్,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి , రూప్ కుమార్ యాదవ్ , చెంచల బాబు యాదవ్ , జెన్నీ రమణయ్య ,
కొండూరు పాలిశెట్టి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram